# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం | 02 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 15






# ఉన్నత ప్రమాణాలతో విద్య

**రాష్ట్ర ప్రభుత్వం రూ. 7,289 కోట్లతో**
**మన ఊరు- మన బడి / మన బస్తీ-మన బడి పథకం**
**- కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్ళు**
**- నాణ్యమైన బోధన, నాణ్యమైన భోజనం**
**- వారం పది రోజుల్లో విద్యార్థులకు శానిటేషన్ కిట్స్**
**- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం బ్యూరో) :** ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి ప్రతి సామాన్యుడికి నాణ్యమైన, ఉన్నత విలువలు, ఉన్నత నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 7,289 కోట్ల రూపాయలతో చేపట్టిన ప్రతిష్టాత్మక పథకం మన ఊరు- మన బడి / మన బస్తీ-మన బడిని చేపట్టిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మన ఊరు-మన బడి/మన బస్తీ-మన బడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను పూర్తి చేసిన పాఠశాలలను మంత్రి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నగరంలోని మామిళ్ళగూడెం ప్రాథమిక పాఠశాలను రూ.12.49 లక్షలు, శాంతి నగర్ ఉన్నత పాఠశాలను రూ. 1.14 కోట్లతో పూర్తి చేసి, పాఠశాలలను మంత్రి పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదలకు ఉచిత, నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం నాణ్యమైన విద్యను ప్రతి విద్యార్థికి అందించనున్నదని ఆయన తెలిపారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ స్కూళ్ల అభివృద్ధి చేసి అన్ని మౌళిక వసతుల కల్పన చేస్తున్నట్లు ఆయన అన్నారు. మొదటి దశలో రాష్ట్ర వ్యాప్తంగా 9,123 సర్కార్ బడులలో రూ.7,289 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నాణ్యమైన బోధన, నాణ్యమైన భోజనం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే 2లో...





# కొలువుదీరిన మార్కెట్ కమిటీ పాలకవర్గం

**నూతన ఛైర్‌పర్సన్‌గా దోరేపల్లి శ్వేత ప్రమాణస్వీకారం**

**ఖమ్మం, ఫిబ్రవరి 1(మనం బ్యూరో) :** ఖమ్మం మార్కెట్ కమిటీ గురువారం కొలువుదీరింది. ఖమ్మం మార్కెట్ కమిటీ నూతన ఛైర్‌పర్సన్‌గా దోరేపల్లి శ్వేత, వైస్ చైర్మన్ గా అఫ్జల్ ప్రమాణస్వీకారం చేశారు. వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో పాలకవర్గం ప్రమాణస్వీకారం చేసింది. అనంతరం మంత్రులు మాట్లడుతూ రైతులకు, కార్మికులకు మేలు చేసే విధంగా నూతన పాలకవర్గం పని చేయాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు, పథకాలు వర్తించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం శ్వేత మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి; పలువురు డైరెక్టర్లు, ఎంఎల్‌సి తాతా మధు, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇది పక్కా రైతు వ్యతిరేక బడ్జెట్

**తెలంగాణను పూర్తిగా విస్మరించారు**
**ఎన్నో అడిగాం...అన్నీ మరిచారు**
**కనీస మద్దతు ధర ఊసే లేదు- పార్లమెంట్లో తేల్చుకుంటాం**
**కేంద్ర బడ్జెట్‌పై బిఆర్ఎస్ లోక్‌సభ పక్ష నామ నాగేశ్వరరావు**

వివరాలు13లో..

# పోడుదార్లకు పోడు పట్టాలు జారీకి చర్యలు

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్**
**- అపోహలకు, అనుమానాలకు తావు లేదు**
**- రెవిన్యూ, అటవీ, కమిటి సభ్యులతో జిల్లాస్థాయి అటవీ హక్కుల (డి.ఎల్.సి) కమిటి సమావేశం**
**- జిల్లాలో 332 గ్రామ పంచాయతీల పరిధిలోని 726 హాబిటేషన్ల నుండి దరఖాస్తుల స్వీకరణ**
**- దరఖాస్తుదారులలో గిరిజనులు 65,616 గిరిజనేతరులు 17,725**



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 1 (మనం ప్రతినిధి) :** పోడుసాగు చేస్తున్న గిరిజనులకు పోడు పట్టాలు జారీకి చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో పోడు పట్టాలు జారీ చేసేందుకు రెవిన్యూ, అటవీ, కమిటి సభ్యులతో జిల్లాస్థాయి అటవీ హక్కుల (డి.ఎల్.సి) కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పోడుసాగుదారులు పట్టాలు మంజూరుకు 332 గ్రామ పంచాయతీల పరిధిలోని 726 హాబిటేషన్ల నుండి దరఖాస్తులుస్వీకరించినట్లు చెప్పారు. దరఖాస్తులు చేసిన వారిలో ఎస్టీలు 65,616 మంది, గిరిజనేతరులు 17,725 మందిఉన్నారని ఆయన తెలిపారు. పోడు భూములకు పట్టాలు జారీ చేయాలన్న ప్రభుత్వ మార్గదర్శకాలు, ఆర్ఓఎసఫ్ఆర్ చట్టం ప్రకారం వచ్చిన క్లెయిమ్స్ ఆధారంగా ప్రతి హాబిటేషన్లో క్షేత్రస్థాయిలో కమిటీలు సర్వే, విచారణ నిర్వహించినట్లుచెప్పారు. సర్వే, విచారణ అనంతరం కమిటీలు గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలో తీర్మానాలు చేసినట్లు చెప్పారు. గ్రామసభల్లో చేసిన తీర్మానాలను డివిజన్ కమిటికి సిఫారసు చేసినట్లు చెప్పారు. డివిజన్ స్థాయి అటవీ కమిటి నిశిత పరిశీలన అనంతరం అర్హులకు పోడు 2లో...

# నిధులు లేని అభివృద్ధి కుంటుపడుతుంది

## – సీఎల్పీ నాయకులు మల్లు బట్టి విక్రమార్క
## – మన ఊరు మనబడి పనుల ప్రారంభంలో భట్టి విక్రమార్క కామెంట్స్




**బోనకల్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్)** :మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో బుధవారం ప్రాథమిక పాఠశాల భవనం నందు మనఊరు మనబడి నిధుల నుండి మంజూరైన అభివృద్ధి పనులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకుడు,మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించడం జరిగింది..ముందుగా ఆయనకు పాఠశాల విద్యార్థులు,గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ పాఠశాల పాలకవర్గం,సిబ్బంది ఘన స్వాగతం పలికారు,విద్యార్థులతో కలిసి తరగతి గదులు పరీక్షించారు.గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు అధికారులూ మాట్లాడరు అనంతరం మాట్లాడిన సర్పంచ్ తిరుపతిరావు భట్టి విక్రమార్క దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు.గ్రామ పంచాయతీలకు నిధులు లేమితో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. పాఠశాలలకు ప్రత్యేకంగా స్కావెంజర్లను నియమించాలని అన్నారు.ఎంపీడబ్ల్యు వర్కర్లను పాఠశాలకు ఉపయోగించడం ద్వారా గ్రామంలో పలు రకాల పారిశుద్ధ్య పనులు వెనకబడిపోతున్నాయన్నారు.పెండింగ్ లో ఉన్న ఆళ్లపాడు నుండి నారాయణపురం వరకు మంజూరైన రోడ్డును త్వరగా పూర్తయ్యేట్లు చూడాలని కోరారు. గ్రామంలో మరికొన్ని అంతర్గత రోడ్లు ఉన్నాయని వాటికి ఎమ్మెల్యే నిధుల ద్వారా సిసి రోడ్లు మంజూరు చేయాలని కోరారు.అనంతరం మాట్లాడిన భట్టి విక్రమార్క పాఠశాలల అభివృద్ధి కోసం నిధులు కేటాయించమే కాకుండా పాఠశాలలో సరిపడా బోధన సిబ్బంది ఉండేలాగా చూడాలని అన్నారు.విద్య వైద్యం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత అని,ప్రభుత్వ పాఠశాలలో అవకాశాలు ఉంటే విద్యార్థులు ప్రవేట్ పాఠశాలలు వెళ్లరని అన్నారు.ఆళ్ళపాడు పాఠశాల నందు ఉన్న విద్యార్థులకు అటు తెలుగు మీడియం,ఇంగ్లీష్ మీడియం ఏకకాలంలో బోధన చేస్తున్నాం అని సిబ్బంది చెపుతున్నారు అలా చేయడం వలన విద్యార్థులకు అర్థంకాని ఎ రి ి స ధ తి ఏర్పడుతుందని,సరిపడా బోధనా,బోధనేతర సిబ్బంది ఉండాలి అప్పుడే పాఠశాలల్లో విద్యాభివృద్ధి జరుగుతుందని అప్పుడే పోటీ ప్రపంచంతో పోటీ పడగలమని అన్నారు.మీ హక్కుల కోసమా పోరాటం లాగే పాఠశాల బోధనా సిబ్బందినీ నియమించాలని మీ సంఘాలతో కలిసి పోరాటం చేయాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.నా నిధుల నుండి కూడా పాఠశాలలకు కోటిన్నర నిధులు ఇచ్చానని భవిష్యత్ లో డిజిటల్ పాఠశాలలకు కూడా ఇస్తానని అన్నారు.పాఠశాలలకు స్కావెంజర్స్ లు ప్రత్యేకంగా ఉండేలాగా ప్రభుత్వాన్ని అసెంబ్లీ లో డిమాండ్ చేస్తానని,బాగా చదువుకొని విద్యార్థులందరు ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుమాధవ్,నాయబ్ తహసిల్దార్ సంగు శ్వేత,ఆర్ఐ లక్ష్మణ్,కో ఆప్షన్ సభ్యులు షేక్ జామలుద్దీన్,విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్, పంచాయతీరాజ్ జేఈ నవీన్ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కందుల పాపారావు, ఎంపిటిసి పారా శ్రీదేవి,గోవిందాపురం ఏ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు,యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఉమ్మినేని రమేష్,కిసాన్ సెల్ అధ్యక్షుడు నల్లమోతుసత్యనారాయణ,ఉపాధ్యాయులు,గ్రా మ ప్రజలు,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరిలో 4.88 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

## – ఇల్లందు ఏరియా ఏరియాలో బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించిన జీఎం



**ఇల్లందు, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** ఇల్లందు సింగరేణి ఏరియా జీఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో జనవరి నెల బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాల ను ఏరియా జి.యం ఎం.షాలేం రాజు వివరించారు . జనవరి –2023 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.77లక్షల టన్నులకు గాను 4.88 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 176 శాతం ఉత్పత్తి సాధించామని హర్షం వ్యక్తం చేశారు. అలాగే 3.48 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.88 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.29లక్షల టన్నులు మొత్తం 5.65లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందని వివరించారు. జనవరి నెలలో 96 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు.రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడంపట్లసంబంధితఅధికారులుఉద్యోగులను,సూపర్వైజర్లను జి.యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో యస్వోటు జియం మల్లారపు మల్లయ్య, ఏ.జి.ఎం(ఐ.ఇ.డి) యం.గిరిధరరావు, ఎం.టి(పర్సనల్) సాయిస్వరూప్. పాల్గొన్నారు.

### కొత్తగూడెం సీ.ఎం.పీ.ఎఫ్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

ఇల్లందు ఏరియా జి.ఎం. కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఏరియా జి.యం.యం.షాలెం రాజు మాట్లాడుతూ కొత్తగూడెం లోని సీ.ఎం.పి.ఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తద్వారా సింగరేణి లో పనిచేస్తున్న ప్రస్తుత ఉద్యోగులు మరియు పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ సంబంధిత సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే డిజిటల్ కమ్యూనికేషన్ ద్వారా త్వరితగతిన పరిష్కరించడం కొరకు ఈ డిజిటల్ కమ్యూనికేషన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందని, ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే క్రింద తెలుపబడిన ఈ మెయిల్ ఐడి ఫోన్ వాట్సాప్ నెంబర్ ద్వారా తమ సమస్యలను సీ.ఎం.పి.ఎఫ్ అధికారులకు తెలియజేయవచ్చని, కావున ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు అని తెలిపారు.ఈ మెయిల్ ఐడి: గ్రీవెన్స్. సీఎంపీఎఫ్జీఎం ఎట్ ది రైట్ ఆఫ్ జీమెయిల్ డాట్ కామ్. ఫోన్ వాట్సాప్ నెంబర్: 9490345763

# కొత్తగూడెం డిఎస్పీగా భాద్యతలు స్వీకరించిన షేక్ అబ్దుల్ రెహమాన్




**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 1 (మనంప్రతినిధి):** ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన బదిలీ ఉత్తర్వులలో భాగంగా ఈ రోజు కొత్తగూడెం డిఎస్పీగా షేక్ అబ్దుల్ రెహమాన్ గారు భాద్యతలు స్వీకరించారు. 1995 బ్యాచ్ నందు ఎస్ఐ గా భర్తీ అయ్యి వరంగల్ జిల్లాలోని గూడూరు, మహబూబాబాద్, సుబేదారీ, సీరోలు,చెన్నారావుపేట, కేసముద్రం, మరిపెడ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వర్తించి 2019వ సంవత్సరంలో సిఐగా పదోన్నతి పొందారు.సిఐగా ములుగు,వరంగల్ ఎస్బిలో పనిచేశారు.అనంతరం 2021 సంవత్సరంలో డిఎస్పీగా పదోన్నతి పొంది వరంగల్ ఏసీబీలో పనిచేస్తూ బదిలీపై కొత్తగూడెం డిఎస్పీగా ఈ రోజు భాద్యతలు స్వీకరించారు.

# పోడుదార్లకు పోడు పట్టాలు

(మొదటి పేజీ తరువాయి)

పట్టాలు జారీ చేసేందుకు జిల్లాస్థాయి అటవీ హక్కులకమిటీకి జాబితా సిఫారసు చేసినట్లు చెప్పారు. గ్రామసభలు, డివిజన్ స్థాయిలో కమిటీలు పరిశీలించిన సిఫారసులుమేరకు జిల్లాస్థాయి అటవీ హక్కుల కమిటి సమావేశంలో చర్చించినట్లు ఆయన చెప్పారు. కమిటి సమావేశంలో చర్చించిన విధంగా కొత్తగూడెం, భద్రాచలం డివిజన్ల పరిధిలోని హాబిటేషన్ల నుండి 11532 క్లెయిమ్స్ కు 30684. 29 ఎకరాలకు పోడు పట్టాలు జారీ చేసేందుకు జిల్లాస్థాయి కమిటిలో చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. తొలి విడతవిచారణ పూర్తయిన క్లెయిమ్స్ ఆధారంగా అర్హుల ఎంపిక జరుగుతుందని, తదుపరి కమిటి సమావేశంలో వచ్చినక్లెయిమ్స్ ఆధారంగా విచారణ నిర్వహించి గ్రామసభలు, డివిజన్ స్థాయి కమిటి సిఫారసుల మేరకు జిల్లాస్థాయి కమిటి సమావేశంలో అర్హులకు పోడు పట్టాలు జారీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కమిటి సమావేశంలో సభ్యులు చేసిన అభ్యంతరాలను నమోదు చేస్తామని, తిరిగి విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోడు సమస్యపరిష్కారానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాలు జారీ చేస్తామని చెప్పారు. ఇందులోఎలాంటి అపోహలకు, అనుమానాలకు తావులేదని, నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం,భద్రాచలం ఆర్డీఓలు స్వర్ణలత, రత్నకళ్యాణి, ఇల్లందు ఎఫ్ఓ నీరజ్కుమార్, ఐటిడిఏ ఏపిఓ జనరల్ డేవిడ్ జు,కొత్తగూడెం, పాల్వంచ, కిన్నెరసాని, మణుగూరు, భద్రాచలం అటవీశాఖ అధికారులు, జిల్లాస్థాయి అటవీ హక్కులకమిటీలో సభ్యులుగా ఉన్న ఆళ్లపల్లి, కరకగూడెం జడ్పీటిసిలు కె.హనుమంతరావు, కాంతారావు పాల్గొన్నారు.

# ఉన్నత ప్రమాణాలతో విద్య

(మొదటి పేజీ తరువాయి)

అని, ప్రయివేటు స్కూల్ బంద్ అయి పిల్లలు అందరూ సర్కార్ స్కూళ్లకు వచ్చే విధంగా సకల వసతులు కల్పిస్తున్నామని మంత్రి అన్నారు. జిల్లాలో మొదటి విడతగా 426 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి, 12 రకాల ప్రధాన అంశాలతో వసతులు కల్పించడం జరిగిందని, రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో అన్ని పాఠశాలలో వసతులు కల్పించి ప్రతి సామాన్యుడికి విద్యను అందిస్తామని పేర్కొన్నారు. పిల్లలకు ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించామని, ఒకవైపు బోధన, మరోవైపు వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పిల్లలు పుస్తక పఠనంతో పాటు నేర్చుకునేందుకు డిజిటల్ తరగతులు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్ పిల్లలకు శానిటేషన్ కిట్స్ ఇవ్వబోతుందని, వారం పది రోజుల్లో ప్రభుత్వం ఇది ప్రారంభించనుందని అన్నారు. మన ఊరు–మన బడి వల్ల ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెరుగుతాయయని, ఇక నుండి మరింత బలోపేతం అవుతాయని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో ఒక విద్యార్థి పైన తెలంగాణ ప్రభుత్వం 1.25 లక్షల రూపాయలు ఖర్చు పెడుతుందని, విదేశీ విద్యా కోసం వెళ్లే విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమే అన్నారు. స్కూళ్లలో సిబ్బంది సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడల పైన దృష్టి పెట్టాలని, వచ్చే విద్యా సంవత్సరంలో సర్కారు బడులలో ప్రవేశాల సంఖ్య మరింత పెరిగే విధంగా సిబ్బంది నాణ్యమైన విద్యాబోధనను అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, మన ఊరు–మన బడి/మన బస్తీ–మన బడి క్రింద జిల్లాలో మొదటి విడతగా 426 పాఠశాలల్లో పనులు చేపట్టినట్లు, 60 పాఠశాలలు పూర్తి స్థాయిలో పనులు చేసుకొని, పునఃప్రారంభం చేసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి విద్యా శాఖ రూ. 120 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన అన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం పెట్టుబడిగా పనులు చేపట్టిందని, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. మంచి ప్రాంగణంలో ఉల్లాసంగా, ఇష్టంగా చదవాలని, ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరి రావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా విద్యాధికారి సోమశేఖర్ శర్మ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణా లాల్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు ఏసీపి వెంకటేష్‌కు ఘనంగా సన్మానం



**సత్తుపల్లి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణ పరిధిలోని స్థానిక మాదిరి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన కల్లూరు ఏసిపి వెంకటేశ్ ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బుధవారం ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సౌమ్యుడు చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి ఏసిపి వెంకటేష్ అని, సత్తుపల్లి ప్రాంత ప్రజల సుపరిచితుడని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ కరుణాకర్, స్థానిక ఎస్సై బి రాము, ఏఎస్ఐ జయ బాబు, పలువురు సిబ్బంది, స్థానిక మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జడ్పిటిసి సభ్యులు, కోసం పూడి రామారావు, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకరరావు, పట్టణ బిఆర్ఎస్ నాయకులు, మోనార్క్ రఫీ, మల్లూరు అంకారాజు, పలువురు బీఆర్ యస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్స్‌కు అండగా టీపీటియఫ్

### – టిపిటీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు



**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ ఖమ్మం పట్టణ కమిటీ సమావేశం శ్రీనివాస్ నగర్ లో ఉన్న కాకతీయ టెక్నో స్కూల్ నందు నిర్వహించాము. ఈ కార్యక్రమానికి టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పు.రామారావు ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ టీపీటీఎఫ్ ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ కోసం నిరంతరం పోరాడుతుందని,ఖమ్మం పట్టణంలో ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ ను బలోపేతం చేయాలని టీచర్స్ కు విజ్ఞప్తి చేశారు .ప్రైవేట్ టీచర్స్ కు హెల్త్ కారడ్స్ ,5 లక్షల భీమా సదుపాయం రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం వారి వారి స్కూల్స్ లో పనిచేయు టీచర్స్ కు పీఎఫ్, ఈఎస్ఐ కట్టాలని డిమాండ్స్ చేశారు. చిన్న బడ్జెట్ స్కూల్స్ ను కాపాడే బాధ్యత టీపీటీఎఫ్‌దే నని అన్నారు. ఈ సమావేశములో 3 టౌన్ పట్టణ కమిటీ ప్రెసిడెంట్ గా పి. నరసింహారావు ను ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్య క్రమలో టీపీటీఎఫ్ జిల్లా ప్రచార కార్యదర్శి ఎస్.కె. పక్రుద్దిన్,సలహాదారు అక్షయ్ చౌహాన్ ఠాకూర్, అశోక్, రామకృష్ణ, ఎస్.కె.షాహిన్,బి.రమాదేవి,పి.లక్ష్మి తదితర ప్రైవేట్ టీచర్స్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో తెల్లబోయిన కృష్ణ మృతి..

### – భౌతికకాయానికి ఎమ్మెల్యే రాములు నాయక్ నివాళి



**కొణిజర్ల, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** కొణిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామానికి చెందిన సీనియర్ టిఆర్ఎస్ నాయకులు తెల్లబోయిన కృష్ణ హఠాత్తుగా గుండెపోటుతో (మంగళవారం )మరణించినారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న అతను చనిపోవడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోవాడంతో, చూపరులని కంట తడికి గురిచేసింది. విషయాన్ని తెలుసుకున్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ మృతుని స్వగృహానికి వెళ్లి వారి భౌతిక ఖాయం పై పూలమాలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చినారు.ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వై చిరంజీవి, జెడ్పిటిసి పోట్ల కవిత, జిల్లా బి ఆర్ స్ నాయకులు పోట్ల శ్రీనివాస్ రావు, ఏలూరు శ్రీనివాసరావు, రైతు సమన్య సమితి కన్వీనర్ కిలారు మాధవరావు, సుడా డైరెక్టర్ బండారు కృష్ణ,సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి , పాసంగలపాటి శ్రీనివాసరావు, పోగుల శ్రీనివాసరావు, చల్లగొండ్ల రమేష్,పొనగంటి బాబు, బానోత్ రాంబాబు, లకావత్ దేవేందర్, వెంకటరత్నం, గ్రామ టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## సింగరేణిలో కొత్త డైరెక్టర్‌లు



**సింగరేణి కొత్తగూడెం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** బుధవారం నాడు కొత్తగూడెంలోని సంస్థ హెడ్ ఆఫీస్ నందు కొత్త డైరెక్టర్లు పదవీ బాధ్యతలు చేపట్టారు. డైరెక్టర్ ఆపరేషన్స్ గా నియమితులైన ఎన్వికే. శ్రీనివాస్, డైరెక్టర్ పిపి గా జి. వేంకటేశ్వర రెడ్డి . ఎన్. బలరాం, ఐఆర్ఎస్ నూతన డైరెక్టర్ పిపి జి. వేంకటేశ్వర రెడ్డి క బాధ్యతలు అప్పజెప్పగా, పదవి భాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ లను వివిధ శాఖల జనరల్ మేనేజర్ లు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛాన్నిచ్చి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ వెల్ఫేర్ కె. బసవయ్య, జీఎం పిపి సుధాకర్, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ బి. హనుమంత రావు, ఏజీఎం పర్సనల్ కవితా నాయుడు, డిజీఎం పర్సనల్ లు కె. శ్రీనివాస రావు, ధన్ పాల్ శ్రీనివాస్, జివి కిరణ్ కుమార్, పర్సనల్ మేనేజర్ లు శ్రీ ముకుంద సత్యనారాయణ, ఎస్వి రావు, ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ట పూజా ప్రారంభం





**మధిర టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** శ్రీ మృత్యుంజయ స్వామి వారి ఆలయము నందు ఈవో జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వేద పండితుల మొదటి రోజు పూజను బుధవారం శివాలయ కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు దంపతులు, ధ్వజస్తంబ దాత వెంకయ్యమ్మ , దాతలు, ఆలయ ధర్మకర్తలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారని ఆలయ కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు కోరారు.

# ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ









**మధిర, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** మధిర మండలం చిలుకూరు గ్రామంలో, గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ వారి ఆధ్వర్యంలో ఎస్సీ నాయకులు పరిమ బెంజమిన్ నేతృత్వంలో బిసి నాయకులు ఆనంతమల్లయ్య, ఎస్టీ నాయకులు మళ్ళా ఆదయ్య ,సీనియర్ టీడీపీ నాయకులు నిడమానూరు వెంకటేశ్వరరావు తదితరుల తోడ్పాటుతో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం చే భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డాక్టర్ రామనాథం, రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, మధిర రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు మారనీడు పుల్లరావు మల్లాది హనుమంతరావు, కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, చావా శివాజీ ,ఐతం రామారావు, వట్టి కొండ మోహనరావు , ఐటీడీపీ మధిర ఇంచార్జి అనుమోలు సతీష్ ,అన్నవరం టీడీపీ నాయకులు, వీరులపాడు టీడీపీ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, నాయకులు ఆనందరావు, తెలుగు మహిళా నాయకురాళ్ళు మన్నెపల్లి రత్నకుమారి, పరిమ శిరీష తదితరులు పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎక్కడుంది అన్నవారు మొత్తం గుర్తుంచుకోవాలి మొన్న ఖమ్మం చంద్రబాబు భారీ బహిరంగ సభకు విచ్చేసిన సుమారు రెండు లక్షల 50 వేల మంది కార్యకర్తలను చూసి కెసిఆర్ కి భయం పుడుతుందని అన్నారు.అంతేకాదు పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో 2024లో అధికారంలో రాబోతుందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా మన పార్టీ కింగ్ మేకర్ అని తెలియజేశారు. ఇప్పుడు కూడా నియోజకవర్గంలో అనేక విగ్రహాలు ఆవిష్కరించబడుతున్నాయి అంటే ఏ స్వార్థం ఆశించకుండా పసుపు జెండా మోస్తున్న కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి నమస్కారాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. చిలుకూరు గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీకి మరియు సిద్దిల మోహన్ కుమార్ ,చాపలమడుగు విజయరావు , బండారు నరేష్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, మంద నాగేశ్వరావు, చేపలమడుగు బాబూరావు, పెసరవెల్లి రవీంద్ర, నిడమానూరు నరసింహారావు, చాట్ల చిన్నబ్బాయి, నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. తదుపరి చిలుకూరు గ్రామ బలహీన వర్గాలు ప్రారంభించిన ఈ ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పలువురు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ మాతృమూర్తి కౌసల్యమ్మమృతికి మౌనం పాటించి నివాళులు అర్పించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి



**దమ్మపేట, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం తాటి సుబ్బన్న గూడెం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు కి దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలు పై సిపిఐ ఆధ్వర్యంలో సమస్యలతో కూడుకున్న వినతి పత్రం అందజేయడం జరిగింది.దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఎటువంటి సౌకర్యాలు లేవని స్థానిక అశ్వరావుపేట నియోజకవర్గం శాసన సభ్యులు మెచ్చ నాగేశ్వరరావు కి సమస్యలను వివరించినారు దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రికి నియంత్రణ ఆపరేషన్లు దమ్మపేట ఆసుపత్రిలోనే చేయాలని ప్రసూతి కాన్పులను దమ్మపేటలోనే చేయాలని 24 గంటలు ప్రజలకు సేవలు అందించాలని ఇద్దరు డాక్టర్లను నియమించాలని స్టాఫ్ క్వార్టర్స్ ఏర్పాటు చేయాలనిఇ.సి.జి ఏర్పాటు చేయాలనిసి.టి.జి. ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు కి దమ్మపేట మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వినత పత్రం ద్వారా ఎల్లుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆరోగ్య శాఖ మంత్రి కి ముఖ్యమంత్రి కి ఈ సమస్యలను వివరించి పరిష్కారం దిశగా చూడాలని కోరినారు దానికి స్థానిక ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నేను వెంటనే మన దమ్మ పేటకు కావాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలో మీరు కోరిన వసంతులన్నీ అమలకై నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినారు ఎమ్మెల్యే కి సిపిఐ మండల పార్టీ బృందం కృతజ్ఞతలు తెలియజేసినది ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సుంకుపాక ధర్మ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి బత్తుల సాయి ఏఐటియుసి మండల కార్యదర్శి బెజవాడ రాము రైతు సంఘం కార్యదర్శి గాజు బోయిన కృష్ణవేణి మహిళా సంఘ అధ్యక్ష కార్యదర్శులు జానీ బేగం తుపాకుల శాంతి దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శి నక్క నాగమణి మైనార్టీ సెల్ కార్యదర్శి జాన్ బి తదితర సిపిఐ నాయకత్వం పాల్గొన్నది

# క్యాన్సర్ నిర్మూలణ వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఏఎస్‌పి పరితోష్ పంకజ్



**భద్రాచలం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** ఒక హృదయం సోషల్ వెల్ఫేర్ వారు క్యాన్సర్ వ్యాధి వాల్ పోస్టర్లను గౌరవనీయులు భద్రాచలం ఏ ఎస్ పి పరితోష్ పంకజ్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్కరు కూడా క్యాన్సర్ బారిన పడకూడదని. ముందస్తు టెస్టులు చేయించుకోవాలని. అలాగే యువత వ్యసనాలకు బానిస అవ్వకూడదని వారు సూచించారు. ముఖ్యంగా స్త్రీలు ముందస్తు టెస్ట్ లు చేయించుకునే అవకాశం వచ్చిందని వారు తెలియపరిచారు.ఒక హృదయం సంస్థ ఈ కార్యక్రమాన్ని చేస్తున్నందుకు అభినందించారు .సంస్థ అధ్యక్షులు సంజీవ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదివేల వాల్ పోస్టర్లను అతికించి దీనిపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్నికి అవకాశం కల్పించిన ఏ, ఎస్ ,పి ,పరితోష్ పంకజ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలనేదే మా యొక్క ముఖ్య ఉద్దేశం అని సంస్థ తెలియజేసింది, ప్లాస్టిక్ నిషేధించి టొబాకో దూరం పెట్టి. క్యాన్సర్ బారిన పడకుండా విముక్తులు అవ్వాలని సంస్థ తెలియజేసింది ఈ కార్యక్ర మంలో. సంస్థ అధ్యక్షులు ఎం, సంజీవరెడ్డి. ట్రెజరర్ పొన్నాల కవిత, సంస్థ కార్యవర్గ సభ్యులు కడాలి నాగరాజు, కుమ్మరపల్లి నాగరాజు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# రాయపట్నం గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభం

**మధిర, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** గ్రామంలో ప్రతి ఒక్కరు వంద రోజులు పనులకి రావాలని గ్రామంలో పొలాల్లో గెట్లు పోయటం రాళ్లు ఏరటం ఊట కుంటలు, డొంక రోడ్లకి రెండు పక్కల ముళ్ళ కంచ తొలగించడం పంట కాలువలు పూడిక



తీయటం మరెన్నో పనులు చేయుటకు గ్రామంలో ప్రజలు ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ వంద రోజులు పనులు వినియోగించుకోగలరని కోరుకుంటూ గ్రామ సర్పంచి నంద్రు సుశీల పనులు ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోట సునీత , ఫీల్ అసిస్టెంట్ భారతి ,గ్రామ ప్రజల పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డుకి కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

**భద్రాచలం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** భవన నిర్మాణ కార్మిక సంఘం ఏ ఐ టీ యు సీ అనుబంధం భద్రాచలం పట్టణ సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో బత్తుల నర్సింహులు అధ్యక్షతన జరిగింది. ఈ




సమావేశానికి ఏఐటీయూసీ భద్రాచలం పట్టణ కార్యదర్శి బి సాయికుమార్పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ బోర్డుకు రావలసినటువంటి నిధులను కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని, కార్మికులకు నష్టం జరిగిన వెంటనే తనకు అందవలసిన సంక్షేమ బోర్డు నుంచి వచ్చే నష్టపరిహారం జాప్యం జరగకుండా వెంటనే విడుదల చేయాలని అన్నారు. అదేవిధంగా భద్రాచల పట్టణంలో ఇసుక కొరత వల్ల భవన నిర్మాణ కార్మిక రంగం పూర్తిగా నష్టపోయిందని ప్రభుత్వం వెంటనే భవన నిర్మాణ రంగా కార్మికులను ఆదుకుని వారి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ పట్టణ గౌరవ అధ్యక్షులు మా రెడ్డి శివాజీ ఎస్వీబీఎస్ నాయుడు బత్తుల రామారావు గురవయ్య వెంకన్న రామకృష్ణ గురవయ్య నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# ఏసిడి ఛార్జీలు తగ్గించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ధర్నా

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** తిప్పరెడ్డిగూడెం సబ్ స్టేషన్ లవద్ద సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ధర్నాలు మంగళ వారం జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ కార్యదర్శి కమ్మ కోమటి నాగేశ్వరరావు జిల్లా నాయకులు ఆర్ శివలింగం మాట్లాడుతూ తెలంగాణలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏ సి డి చార్జీలపేరుతో ప్రజలపై అదనపు భారాలు మోపడం అన్యాయమన్నారు.డెవలప్ మెంట్ చార్జీలు, అదనపు కంజాంప్షన్ డిపాజిట్ చార్జీలు వసూ లు చేయడం తగద న్నారు.24గంటలు కరెంట్ ఇస్తానని ప్రగలభాలు పలికి నేడుప్రజల మీద భారాలు మోపడం సరికాదన్నారు. తక్షణమే ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరెంపల వెంకన్న, పులుగుజ్జు వెంకటస్వామి, భూక్యా శంకర్, ఎస్ వెంకటేశ్వర్లు పోలేపొంగు ఉప్పలయ్య, ఎడ్లపల్లి నవీన్, శౌంరిబ్రహ్మం గోకినేపల్లి వెంకన్న, పత్తేపురపు దాస్, ఎల్లబోయిన మహేష్, పరికపల్లి నరేష్, కాంపాటి తదితరులు పాల్గొన్నారు



# లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్ అధ్యక్షుడు లయన్ చాట్ల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో అశ్వాపురం వృద్ధాశ్రమం కు పాల్వంచ కేటీపీస్ ఐదు మరియు ఆరు దశల కు చెందిన సహాయక ఇంజనీర్స్ మానస మరియు సాహితీ ల సహకారం తో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను కొనియాడుతు మేము కార్యక్రమం లో భాగస్వావ్యం అయినందుకు సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ చాట్ల శ్రీనివాస్ రావు ,డిస్ట్రిక్ట్ 320ఇ మైక్రో కమిటీ చైర్మన్ లయన్ ఆరుద్ర సత్యనారాయణ,సెక్రటరి లయన్ పోట్రు సతీష్ ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ రోశయ్య చౌదరి మరియు సభ్యులు శ్రీనివాస్ రావు పాల్గొన్నారు

# ఆదివాసి సంప్రదాయాలతో ప్రారంభమైన జాతర..

## – రెండో రోజు భారీగా చేరుకుంటున్న ఇలవేల్పులు..









**కరకగూడెం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** కరకగూడెం మండలం చిరు మల్ల గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవం మంగళవారం రాత్రి 10 గంటలకు మండమెలుగు కార్యక్రమంతో అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదివాసి సంప్రదాయాలతో గుడి పూజారులు ప్రారంభించారు. బుధవారం ఇలవేల్పులు సమ్మక్క గద్దెకు ఇతర జిల్లాలు రాష్ట్రాల నుంచి భారీగా చేరుకుంటున్నాయి డోలు వాయిద్యాలు ముత్యాలతో ముఖద్వారం వద్ద ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలుకుతూ గుడికి తీసుకు వెళుతున్నారు. గత ఐదు సంవత్సరాల్లో జరగని విధంగా ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షులు చందా లింగయ్య దొర బిక్షపతి భూపతయ్య వీరయ్య తెలిపారు. వందకు పైగా వేల్పులు జాతరకు వస్తున్నాయని జాతరలో ముఖ్యమైన వేల్పుల సమ్మేళనం ప్రజలను ఆకర్షిస్తుందని వారు తెలిపారు . ఆలయ కమిటీ వారు గుడిని అందంగా తీర్చిదిద్దారు



రంగురంగుల కాంతులతో గుడు గుడి నాలుగు ప్రక్కల ఎల్ఈడి విద్యుత్ కాంతులు వేల్పులకు అసౌకర్యాల కలగకుండా వారికి ప్రత్యేకమైన టెంట్లు ఏర్పాటు చేశారు. చూసేవారికి ఆనందం కలిగేలా చుట్టూ షాపులు డీజే సౌండ్లు ఉండడంతో జాతర నా భూతో నా భవిష్యత్తు అనే సందాన ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. చుట్టుపక్క గ్రామాల నుండి మండమెలుగు కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# రైతు వ్యతిరేక, పేదల వ్యతిరేక కార్పోరేట్ అనుకూల బడ్జెట్

## – సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు



**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు 45 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పేదలకు,రైతాంగానికి వ్యతిరకంగా కార్పోరేట్ వర్గాలకు అనుకూలంగా ఉందని సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు కాకుండా అసమనాతను మరింత పెంచేదానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని అభివరిణించారు. సామాన్యులకు లాభం లేక పోగా అత్యధిక ఆధాయం వున్న వారికి ఉపయోగపడేలా బడ్జెట్ రూపొందించారని విమర్శించారు. అదే విధంగా నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంటే ఉపాధి అవకాశాల గురించి బడ్జెట్‌లో ఊసేలేదన్నారు. రైతులకు ఇచ్చిన హామీమేరకు కనీస మద్దతు ధరల గ్యారంటీ చట్టం గురించి ప్రస్తావన లేదన్నారు. ఆర్థిక మంత్రి చేసిన ప్రసంగానికి, కేటాయింపులకు పొంతన లేకుండా ఉందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే చర్యలు లేకపోగా మరింత దిగజార్చే విధంగా ఉందన్నారు. ఎన్.ఆర్.ఇ. జి.ఎస్. కు కేటాయింపులు తగ్గించారన్నారు. వ్యవసా రంగానికి కూడా తగ్గించారన్నారు. అదే విధంగా విభజన చట్టంలో ఇచ్చి హామీలకు సంబంధించి కేటాయింపులు జరగ లేదన్నారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు నామ మాత్రమేనని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ పేద, సామాన్య వర్గాలకు వ్యతిరేకం ఉన్నత వర్గాలవరాకి అనూకలంగా ఉందని హేమంతరావు తెలిపారు.

# మన ఊరు–మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల స్వరూపాన్ని సమగ్రంగా మార్చే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు–మన బడి' కార్యక్రమాన్ని శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య సత్తుపల్లి మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో ప్రారంభించారు. 'మన ఊరు–మన బడి' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలకు మరమ్మతులు, రంగులు, ప్రహరీలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం ఫర్నీచర్, డిజిటల్ తరగతులు, పరిశుభ్రమైన తాగునీరు, గ్రీన్ చాక్పీస్ బోర్డులు, మేజర్, మైనర్ రిపేర్లు, కిచెన్షెడ్స్, టాయిలెట్ల నిర్మాణం, అదనపు తరగతి గదుల నిర్మాణం, విద్యుత్తు సౌకర్యం, ఎల్ఈడీ లైట్లు, ఫ్యాన్ల ఏర్పాట్లును సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రారంభించి పరిశీలించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మన ఊరు...మన బడి కార్యక్రమం ప్రారంభం సందర్భంగా మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం లో 'మన ఊరు–మన బడి' లో 120 పాఠశాలలు ఎంపికయినట్లు తెలిపారు. కొంత



మంది స్వార్థ పరులు అభివృద్ధి పథకాలను విమర్శిస్తున్నారని, స్వార్థం కోసం అవకాశం కోసం విమర్శలు చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలలని సూచించారు. సీతారామ ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన రైతులకు కొద్ది రోజుల్లోనే నష్టపరిహారం చెల్లింపు చేస్తామన్నారు. కొంతమంది తప్పుడు పద్దతుల్లో అమాయక గిరిజనులను రెచ్చ గొడుతున్నారు,పట్టాలు ఇప్పిస్తానని గిరిజనుల వద్ద నుండి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని పేరొన్నారు.

## రాష్ట్ర స్థాయి డ్యాన్స్ ప్రోగ్రామ్‌లో రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ విద్యార్థి ప్రతిభ



**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** గత నెల 29న భక్తరామదాసు కళాక్షేత్రంలో కిరణ్ ఫౌండేషన్ కల్చరల్ డ్యాన్స్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి కూచిపూడి, భరత నాట్యం డ్యాన్స్ ప్రోగ్రామ్‌లో వి.డి.ఓస్ కాలని, రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న బి. మహేష్ చంద్ర రాష్ట్ర స్థాయిలో మూడవ బహుమతి సాధించాడని ఆ విద్యార్థికి పాఠశాల డైరక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ బహుమతిని, ప్రశంసాపత్రాన్ని బహుకరిస్తూ తమ విద్యార్థులు వివిధ రంగాలలో చదువుతో పాటు ప్రతిభను ప్రదర్శిస్తున్నారని కొనియాడారు. ఇటువంటి కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనటానికి తమ ప్రోత్సాహం ఎల్లప్పుడు ఉంటుందని విజ్ఞప్తి చేసారు

## షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** సత్తుపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 58 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి చెక్కుతో పాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పెళ్లి కానుకగా చీరను బహుమతిగా అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## కేసీఆర్, కేటీఆర్‌లపై విమర్శలు చేస్తే సహించేది లేదు

### – బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్



**ఏన్కూరు, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్, కేటీఆర్ లపై విమర్శలు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాములు నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు ఆదేశాల మేరకు విలేకర్ల సమావేశం నిర్వహించారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి వివిధ నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాల పేరుతో సభలు నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్ ను ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని, ఆ పద్ధతి మారకుంటే సహించేది లేదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాల కారణంగానే వివిధ పార్టీల నుంచి అనేక మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారని, అంతేగాని తన వల్లే ఖమ్మం జిల్లాలో చేరికల జరిగాయని, పార్టీ పటిష్టంగా మారిందని పొంగులేటి అనడం విడ్డురంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య లాలు నాయక్, రైతు బంధు అధ్యక్షులు మేడా ధర్మారావు, పార్టీ ఉపాధ్యక్షుడు పూర్ణకంటి మైసారావు, చందమామ నరసింహారావు, భూక్య శివ, భూక్య బాలాజి, యూత్ అధ్యక్షుడు షేక్ బాజీ, విద్యార్థి సంఘ నాయకుడు వినోద్, మాజీ మండల అధ్యక్షుడు గిద్దగిరి సత్యనారాయణ, ఈవూరి సైదులు, తాల్లూరి వెంకటప్పయ్య, గణేష్, సుధాకార్, రామా, భూక్య ధర్మ, చింతనబోయిన సీతారాములు, భూక్య చందులాల్, ఈశ్వర్ నాయక్, బూరుగడ్డ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం అవుతున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ గౌతమ్ తో కలిసి పరిశీలించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య .వీరితో పాటు గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరావు, ముంచిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### – సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటి



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించిన విధంగా మోటార్ సైకిల్ పంపిణీ స్కీము నేటికి కార్మికులకు అందని ద్రాక్ష లా మిగిలిపోయిందని చెప్పవచ్చు 2022 శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భవన నిర్మాణ కార్మికులకు మోటారు సైకిళ్ళు పంపిణీ చేస్తామని శాసనసభ సాక్షిగా ప్రకటించారు. కానీ నేటి వరకు అమలుకు నోచుకోలేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులందరికీ మోటారు సైకిళ్ళు పంపిణీ చేసే పథకాన్ని వెంటనే ప్రారంభించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ కోరుతున్నది అలాగే రాష్ట్రంలో నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న ఈ క్రింది డిమాండ్లను పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా కోశాధకారి జి.పద్మ మాట్లాడుతూ డిమాండ్ చేశారు.ప్రభుత్వాన్నితెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ కోరుతున్నది1)ప్రభుత్వం ప్రకటించిన విధంగా నిర్మాణరంగ కార్మికులకు మోటార్ సైకిల్ పంపిణీ చేయాలి 2)రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఏ ఎల్ ఓ, ఏసీఎల్, డి సి ఎల్ తదితర అధికారులు సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలి 3)అన్ని మండల పట్టణ కేంద్రాలలో నిర్మాణరంగ కార్మికులకు అడ్డా స్థలాలు ఏర్పాటు చేయాలి 4)రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 54 వేల క్లైముల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి 5)ప్రమాద బీమా పరిహారాన్ని ఆరు లక్షల నుండి పది లక్షలకు పెంచాలి. 6)సహజ మరణాలకు ఇచ్చే పరిహారాన్ని లక్ష నుండి 5 లక్షలకు పెంచాలి, 7)వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని వెంటనే కార్మిక సంఘాల నాయకులతో నియమించాలి 8)ప్రభుత్వమే అన్ని గ్రామాలలో ఈశ్రం గుర్తింపు కార్డుల జారీ కార్యక్రమాన్ని చేపట్టాలి 9) 1996 నిర్మాణ రంగ కార్మికుల చట్టాన్ని 1979 వలస కార్మికుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.10 )కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలి 11)వెల్ఫేర్ బోర్డు లోని నిధులన్నింటిని కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయాలి ఈ కార్యక్రంలో పాల్వంచ పట్టణ కన్వీనర్ కే సత్య పట్టణ కమిటి సభ్యులు జి.రాములు ఎస్.కె.రహీమ్ కార్మికులు.జె నాగరాజు,బి.నాగేష్.పి.నరసింహారావు ఎస్.కె శాకిర్ కుర్మయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లోగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు క్షమాపణ చెప్పాలి

### – బి.ఎస్.పి డిమాండ్



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** తిరుమలయపాలెం మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ పాలేరు నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో పాలేరు అసెంబ్లీ బీఎస్పీ అధ్యక్షులు వెన్నబోయిన రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అధికారం ఉన్నదన్న అహంభావంతో స్థాయిని మరచి జాతీయ అధ్యక్షురాలు బెహన్జీ మాయావతిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమారుని విమర్శించటం తగదన్నారు రాజ్యాంగాన్ని మారిస్తే ఏమవుతుంది అని అన్నటువంటి వ్యక్తులకు వత్తాసు పలుకుతూ బహుజన సమాజ్ పార్టీ నాయకులను విమర్శించటం తగదు అన్నారు అలా వ్యంగ్యంగా మాట్లాడిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడిన మాటలను వెనుకకు తీసుకుంటున్నాను అని బహుజన సమాజ్ పార్టీ నాయకులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని. లేకుంటే అతనిపై చర్య తీసుకోవడానికి వెనకాడ బోమని గువ్వల బాలరాజు దళిత ద్రోహి అని 2014లో దళిత ముఖ్యమంత్రిని చేస్తామని టిఆర్ఎస్ మేనిఫెస్టోలో తెలిపితే గువ్వల బాలరాజు అనే వ్యక్తి దళితులకు ముఖ్యమంత్రి పదవి అవసరం లేదు అని చెప్పినటువంటి దళిత ద్రోహి అని తెలిపారు అలాగే బహుజన సమాజ్ పార్టీ అగ్ర నేత పేద విద్యార్థుల జీవితంలో వెలుగులు నింపిన బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి గువ్వల బాలరాజు 24 గంటలు దాటకముందే బేషరతుగా క్షమాపణ చెప్పాలని మరొక మారు హెచ్చరించారు లేనిచో అతని కార్యక్రమాలు ఎక్కడున్నా సరే అతను బయటికి వెళ్లిన మరుక్షణమే బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తల మైనటువంటి మేము అడుగడుగునా అడ్డుకుని తీరుతామని తెలియజేశారు ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా ఉపేందర్. ప్రధాన కార్యదర్శి మట్టే నాగేశ్వరరావు. సీనియర్ నాయకులు నల్లగట్టు శంకర్. జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి శ్రీకాంత్. మండల నాయకులు కొమ్ము పులే. వెంకన్న . నాగేష్. సుధాకర్ గౌడ్. బాలిని సాయి.తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికి ఉరేసిన కేంద్ర బడ్జెట్

### – వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు



**భద్రాచలం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** ఆర్భాటంగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీ ఆహార సబ్సిడీ రైతులకు ఇచ్చే ఇన్పుట్ సబ్సిడీల పైన భారీ ఎత్తున కోత విధించడం గ్రామీణ ప్రాంత పేదల నోట్లో మట్టి కొట్టిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి జిల్లా కమిటీ అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను నిరసిస్తూ జిల్లా వ్యాప్త ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చారు.గ్రామీణ ఉపాధి హామీకి గత బడ్జెట్లో 89 వేల కోట్ల రూపాయలను కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్లో 60 వేలకోట్ల రూపాయలను మాత్రమే కేటాయించి 40% పైగా నిధులను తగ్గించడం అంటే గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పనిని కల్పించే బాధ్యత నుంచి తప్పుకోవాలని చూడటమేనన్నారు. దేశంలో 15 కోట్ల కుటుంబాలను ఉపాధికి దూరం చేయడమే అవుతుందని అన్నారు. మన రాష్ట్రంలో 55 లక్షల జాబ్ కార్డులు కలిగిన కుటుంబాల పనిమీద తీవ్రమైన ప్రభావం పడనున్నది గ్రామీణ ప్రాంత పేదలకు ఆహార భద్రతను కల్పించడం కోసం గత సంవత్సరం 2, 87, 194 కోట్లను బడ్జెట్లో కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో 1, 97,350 కోట్లకు తగ్గించిందని ఇది జిల్లాకు కూడా తీవ్ర నష్టం అన్నారు. రైతులకు అందించే ఇన్పుట్ సబ్సిడీ రెండు లక్షల 25 వేల కోట్లు గత బడ్జెట్లో కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్లో 1,75 వేల కోట్లకు తగ్గించింది ఒక్క యూరియా పైన నే 15 వేల కోట్లను తగ్గించటం ఆందోళన కలిగిస్తున్నది గిట్టుబాటు ధరల గురించి చట్టం తీసుకొస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం మాట వరసకు కూడా మాట మాట్లాడకపోవడం రైతుల మీద ఉన్న కపట ప్రేమకు నిదర్శనం దేశవ్యాప్తంగా ఉన్న కౌలు రైతులు పాడు సాగుదారుల భూ నిర్వాసితుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం మోడీ ప్రభుత్వ కుటిల బుద్ధికి నిదర్శనమన్నారు. విద్యా వైద్య రంగాల పైన గతం కంటే నామాత్రంగా 2000 కోట్లను అదనంగా కేటాయించి చేతులు దులుపుకోవడం దుర్మార్గమైనటువంటి ఆలోచన గ్రామీణ ప్రాంత ప్రజల ప్రయోజనాలను కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు తాకట్టు పెట్టే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి తక్షణమే వీటి పైన పునరాలోచన ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు.

# లక్ష్య సాధనకు కఠినంగా శ్రమించాలి

## – పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్





**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** లక్ష్య సాధనకు కఠినంగా శ్రమించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. బుధవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ అవరణలోని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ హైస్కూల్ ను చైర్ పర్సన్ హృదయ మేనన్‌తో కలసి పోలీస్ కమిషనర్ సందర్శించారు. విద్యార్థుల్లో వున్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని ఉద్దేశ్యంతో చదువులతో పాటు ఎన్‌సీసీలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు పతాకాలు,బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. పిల్లల అభిరుచిని గుర్తించి చిన్న వయస్సు నుంచి వారి ఇష్టా ఇష్టాలను తెలుసుకోని వారు కోరుకున్న రంగాలల్లో రాణించేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు, తద్వారా భావితరాలల్లో ఉన్నత శిఖరాలను సులువుగా చేరవచ్చని అన్నారు.పాఠశాల స్థాయి నుంచి మానసిక ఒత్తిడి లేకుండా మన్న శాంతితో కాలం గడిపేలా చూడాలని సూచించారు.నిత్యం చదువులో మార్కుల కోసం కన్నీనే కాకుండా, ఆటపాటలకు,సాహిత్య కళలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులలో ఉండే నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. వివిధ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డిసిపి కుమారస్వామి , ఆర్ఐ రవి పాల్గొన్నారు.

# పార్థసార స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** భీష్మ ఏకాదశి సందర్భంగా సత్తుపల్లిలోని గీత జ్ఞాన మందిరం పార్థసార స్వామి ఆలయంలో ప్రముఖ ప్రవచనకర్త నల్లాని చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి ఆధ్వర్యంలో ఉపదేశ పూర్వకంగా శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణమాచార్య స్వామి లాంటి వారు జీయర్ స్వామి వారి ఆశీస్సులతో సమాజంలో ఆధ్యాత్మిక భావనలు పెంచేటట్లుగా తయారు చేస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలకు తల వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆయన చెప్పారు ఈ సందర్భంగా రామకృష్ణమాచార్య ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మందపాటి కేశవరెడ్డి , బాల లీలా కృష్ణ తాటికొండ వెంకటేశ్వరరావు, నాగారపు సుబ్బారావు, పురుషోత్తమరావు, కొనకల శంకర్రావు, పోలిశెట్టి శివ కుమార్, కొత్తూరు ఉమామహేశ్వరరావు ,ఎంపీపీ దొడ్డ హైమావతి శంకరరావు, జడ్పీటీసీ కూసంపూడి రామారావు, ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మదన్‌లాల్ పరామర్శ



**కారేపల్లి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** కేసిఆర్ పాలనలో యావత్ రాష్ట్రం సురక్షితంగా ఉందని వైరా మాజీ శాసన సభ్యులు బాణోత్ మదన్‌లాల్ అన్నారు. బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని బొక్కలతండా గ్రామంలో ఇటీవల మృతి చెందిన వాంకుడోత్ మన్యాకుటుంబాన్ని పరామర్శించారు. వెంకట్యాతండాలో అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నాయకులు గుగులోత్ కరణ్‌సింగ్‌ను, మాజీ సర్పంచ్ గుగులోత్ భగవాన్‌లాల్ ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. భూక్యాశివ నివాసంలో తేనీటి విందు స్వీకరించారు. అనంతరం గిద్దవారి గూడెం గ్రామంలోని కల్తి భద్రమ్మను పరామర్శించి, గ్రామంలో ఇటీవల మృతి చెందిన స్వామి కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కేశోత్ భద్రి, పల్లపాటి సీతమ్మ, గీతాబాయి, కారేపలిలలోని గణితి నారాయణలను పరామర్శించారు. ఈసందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుని పోతుందంటే కేసిఆర్ విజన్ వల్లనే సాధ్యమైందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని మరోక్కసారి కేసిఆర్‌ను ఆశీర్వదించాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి వాంకుడోత్ జగన్, రైతుబంధు జిల్లా సభ్యులు వున్నం వీరేందర్, ఉప సర్పంచ్ మూతి కోటేశ్వరరావు, వార్డు సభ్యులు గౌసుద్దీన్, నాయకులు భూక్యా చందు నాయక్, తాతా వెంకటేశ్వర్లు, జడల వెంకటేశ్వర్లు, డొంకెన రవీందర్, జవ్వాజి శ్రీను, గుగులోత్ శివనాయక్, సంపత్, నాగరాజు, కడారి వెంకట్, జుంకీలాల్, శివాజీ, బాణోత్ రాజేష్, షరీఫ్, జడల క్యాంప్, ధారావత్ వికాస్, భూక్యా మోహన్‌రావు, భూక్యా మధు, మోతీలాల్, పోడుగు హరీష్, హనుమంతరావు, పాలిక రమేష్ పాల్గొన్నారు.

# సమ్మక్క-సారమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



**కారేపల్లి రూరల్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** కారేపల్లి మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామ పంచాయతీ పరిధిలోని కోయగుంపు గ్రామంలో బుధవారం ఘనంగా సమ్మక్క- సారమ్మల జాతర ప్రారంభమైంది. వైరా శాసన సభ్యులు ప్రారంభోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వమత సమానత్వం దిశగా పాలన సాగిస్తుందని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి జరిగే సమ్మక్క- సారలమ్మ మేడారం జాతకు ప్రత్యేక నిధులు కేటాయించి భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందన్నారు. అనంతరం గ్రామంలోని పలువురు ఇళ్ళకు వెళ్ళి పరామర్శించి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, స్థానిక సర్పంచ్ కురసం సత్యనారాయణ, మాణిక్యారం సర్పంచ్ భూక్యా రంగారావు, ఎంపిటిసి శివరాత్రి పార్వతిఅచ్చయ్య, ఎంపిపి మాళోత్ శకుంతల కిశోర్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని విమర్శిస్తే చర్యలు తప్పవు

## – మండల అధ్యక్షుడు ఉమాశంకర్

**కారేపల్లి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** ప్రభుత్వాన్ని, పార్టీని విమర్శించే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చర్యలు తీసుకుంటామని సింగరేణి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌ను విమర్శించే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే సహించేదిలేదని, పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పోస్టులు పెట్టడం ఎంతమాత్రం సహించమన్నారు. కొందరు కావాలనే పనిగట్టుకుని ఇష్టారీతిన పోస్టులు పెడుతున్నారని పార్టీ వారిపై క్రమశిక్షణ చర్యలకు వెనుకాడబోదన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగులు, పలకలు పంపిణీ



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 1(మనం న్యూస్) :** పాల్వంచ పట్టణ పరిధిలోని బంగారు జాల ప్రాథమిక పాఠశాల లో 1 నుండి 5 వ తరగతి వరకు సుమారు 45 మంది విద్యార్థుల కు నవభారత్ ఎంప్లాయిస్ సర్వీస్ సొసైటీ తరపున స్కూల్ బ్యాగ్ లు, పలకలు పంపిణి చేసినారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం సత్యనారాయణ, సర్వీస్ సొసైటి ప్రెసిడెంట్ శంకర్, మోహనరావు,రవీంద్ర రెడ్డి, కృష్ణారావు మరియు పాఠశాల ఉపాధ్యాయురాళ్లు, సామాజిక సేవ కార్యకర్త అరేం ప్రశాంత్, యువజన నాయకులు సంతోషం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# సస్పెండ్‌తో ఒరిగేదేమీ లేదు

## -పార్టీ పదవులు కాదు... పొంగులేటి ఆదరాభిమానాలు మాకు ముఖ్యం

## – కట్టెకాలే వరకు మా పయనం శీనన్నతోనే...

**రఘునాథపాలెం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** శీనన్న వెంటే ఉంటూ... శీనన్న మాటే మా బాటగా కొనసాగుతున్న మమ్మల్ని బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసిందని రఘునాథపాలెం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ధరావత్ రామ్మూర్తి నాయక్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఆరీఫు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటిని ఢీకొనే శక్తిలేక మా లాంటి వారిపై పార్టీ చర్యలకు ఉపక్రమించిందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో శీనన్న సునామీలో ఇప్పుడు పదవులు ఉన్నాయని విర్రవిగుతున్న నేతలంతా కొట్టుకుపోవడం ఖాయమన్నారు. సస్పెండ్తో మాకు ఒరిగేది ఏమిలేదని, పార్టీ పదవులకంటే పొంగులేటి ఆదరాభిమానాలే తమకు ముఖ్యమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కట్టెకాలే వరకు మా పయనం శీనన్నతోనే ఉ0టుందని తెలిపారు.

# అదనపు గది నిర్మాణానికి శంకుస్థాపన

**కూసుమంచి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** కూసుమంచి మండల కేంద్రంలోని సి ఎస్ ఐ ఇమ్మానియేల్ చర్చి అదనపు గది నిర్మాణానికి బుధవారం డోర్నకల్ డయాసిస్ బిషప్ రెవరెండ్ డాక్టర్ పద్మారావు శంకుస్థాపన చేశారు సుమారు రూ 20 లక్షల అంచనా వ్యయంతో ఈ నిర్మాణాన్ని చేపడుతున్నారని తెలిపారు ఈ సందర్భంగా సంఘ పెద్దలు బిషప్. సంఘ పెద్దలు సంఘ కాపరులు పాల్గొన్నారు.

# సిద్ధాంతాలకు ప్రతిరూపం కృష్ణమూర్తి

## – టిషర్టు ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కారేపల్లి రూరల్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** సిద్ధాంతాలకు ప్రతి రూపం కొత్తూరి కృష్ణమూర్తి అని వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ అన్నారు. మండల పరిధిలోని మాణిక్యారం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుడు కొత్తూరి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం కుమారుడే కొత్తూరి శ్రీను-రాధా దంపతులు గ్రామంలో జరుగుతున్న సమ్మక్క, సారలమ్మ జాతరలో వితరణగా అందచేసిన టీషర్టులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిద్ధాంతాలకు ప్రతిరూపంగా నిలిచి ఎప్పటికీ పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న వ్యక్తిగా కృష్ణమూర్తి నిలిచిపోతారని, వారి కుమారుడు కొత్తూరి శ్రీను సైతంప్రజా సేవలో భాగంగా పాత్రికేయుడిగా పనిచేస్తూ తండ్రి జ్ఞాపకార్థం ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మళోత్ శకుంతల కిశోర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెద్దబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్, వైస్ ఎంపిపియరావూరి శ్రీనివాస్‌రావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌రావు, డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, డేగల ఉపేందర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంగారావు, సర్పంచ్‌లు, కురసం సత్యనారాయణ, మాళోత్ కిశోర్, మొగిలి ఆదినారాయణ, పార్టీ నాయకులు అజ్మీరా వీరన్న, బత్తుల శ్రీనివాస్‌రావు, అడపా పుల్లారావు, ఈదర కోటేశ్వరరావు, సొసైటీ మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, మండల మీడియా కోఆర్డినేటర్ భూక్యా రాంకిశోర్, పార్టీ మండల కార్యాలయ ఇంచార్జ్ తొగరు శ్రీను, జాతర నిర్వాహణ కమిటీ సభ్యులు పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్..

## – తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు విమర్శ..

**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ రైతాంగాన్ని తీవ్ర నిరాశకు గురి చేసిందని, వ్యవసాయ రంగాన్ని కంపెనీలు పరం చేయుటకు ప్రోత్సాహం ఇచ్చే చర్య బడ్జెట్లో ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తీవ్రంగా విమర్శించారు.బుధవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2023–24 కేంద్ర బడ్జెట్ దేశ రైతాంగం, రైతు సంఘాలు కోరుతున్న విధంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించి ఆ ధరలకు చట్టబద్ధత కల్పించడం వంటి చర్యలు ఈ బడ్జెట్ ప్రతిపాదనలలో లేకపోవడం అన్యాయమన్నారు.మరోవైపు ప్రధాన మంత్రి ఫసల్ బీమా నిధులు కోత, మద్దతు ధర స్థిరికరణ పద్దు ఎత్తివేసి గ్రామీణ ప్రాంతాల్లో అగ్రిటెక్ స్టార్టప్ లకు మద్దతు గా అగ్రికల్చర్ యాక్సెలెటర్ ఫండ్ ఏర్పాటు చెస్తున్నట్లు ఈ రంగం లో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సాహించడానికి ప్రత్యేక నిధి ఏర్పాటు కంపెనీలు సేద్యం కోసం అన్నారు,ఢిల్లీ రైతాంగ ఉద్యమ ఫలితంగా మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చి కేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని మోసగించిందన్నారు. రైతులకు 20 లక్షల కోట్లు పంట రుణాల లక్ష్యం ప్రకటించారని, కేరళ తరహా రుణ విమోచన కమీషన్ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి అని అయితే నేడు వ్యవసాయ నష్టాలతో అన్నదాతలు అప్పుల ఊబిలో కూరుకుపోయారని, ఈ పరిస్థితులలో రైతులు రుణాలు మాఫీ



చేయాలని కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు వేలకోట్లు రుణమాఫీలు చేస్తున్న రైతుల రుణాలు ఎందుకు మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. సేంద్రియ వ్యవసాయం, చిరుధాన్యాల వ్యవసాయం చేసే రైతులకు ప్రోత్సాహకులు అందిస్తామని చెబుతూనే వ్యవసాయం మార్కెట్ కార్పొరేట్ కంపెనీల మార్కెట్ గా మార్చివేసి కార్పొరేట్ వ్యవసాయానికి కేంద్ర ప్రభుత్వం బాటలు వేసిందన్నారు. సన్న చిన్న కారు రైతులు, పేద రైతులు, కౌలు రైతుల సంక్షేమానికి ఈ బడ్జెట్ లో ఎటువంటి కేటాయింపులు లేవన్నారు. సహకార సొసైటీలను డిజిటలైజేషన్ చేస్తామని, గోడౌన్స్ నిర్మిస్తామని చెబుతూనే మరోవైపు సహకారంగాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. ఉపాధి పథకం నిధులు కోత పెట్టడం తగదన్నారు. ఎరువులు సబ్సిడీ తగ్గించడం వలన ఎరువుల ధరలు పెరిగి రైతుల ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రైతులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదని సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలన్నారు. కేంద్ర బడ్జెట్ లో . కేంద్ర బడ్జెట్ లో వ్యవసారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలని కోరారు.

# అల్పాదాయ వర్గాల వ్యతిరేక బడ్జెట్

## – పేదలు, గ్రామీణ ప్రాంతాలను మరచిన నిర్మల

## – సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** కేంద్ర బడ్జెట్లో అల్పాదాయ వర్గాలను పూర్తిగా విస్మరించారని, సంపన్నవర్గాలకు సానుకూలంగా బడ్జెట్లో సంఖ్యలు పొందు పరిచారని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆరోపించారు. విద్యా, వైద్యరంగాలను పూర్తిగా విస్మరించారని, విద్యా, వైద్యను ప్రైవేట్ పరం చేసే కుట్రలో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామ్ బడ్జెట్ను రూపొందించారని ప్రసాత్తెలిపారు. బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్పై ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ కల్పన ఫథకానికి గతబడ్జెట్లో రూ.8వేల కోట్లను తగ్గిస్తే ఈ బడ్జెట్లో 30 వేల కోట్లను తగ్గించారని కేవలం 65 కోట్లను మాత్రమే కేటాయించారని ప్రసాద్ తెలిపారు. గత బడ్జెట్లో విద్యకు 6.1 శాతంనిధులను కేటాయించిన కేంద్రప్రభుత్వం ఈ దఫా కేవలం 2.6 శాతం కేటాయించడం అత్యంత ధారుణమని ఆయన పేర్కొన్నారు. మొత్తం ప్రైవేటీకరణ దిశగా దేశాన్ని నడిపించేందుకు నిర్మల బడ్జెట్ ప్రతిపాధించబడిందని ఆయన అన్నారు. సంపన్న వర్గాలపై ఎటువంటి పన్ను వేయక పోగా ఆర్థిక అసమానతలను పెంచే దిశగా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. లేదులేదంటూనే ఎన్నికలు జరుగుతున్న కర్నాటకలో లబ్దిపొందేందుకు ప్రత్యేక బడ్జెట్ను కేటాయించారని, వేతన జీవులకు ఒక పక్క ఆదాయం పన్ను మినహాయింపు పెంచినా బ్యాంకు వడ్డీల పేరుతో అంతకంటే ఎక్కువ లాగే ప్రయత్నం జరిగిందని పోటు ప్రసాద్ తెలిపారు. పారిశ్రామిక, వ్యవసాయ రంగాలను పూర్తిగా విస్మరించిన ఈ బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్గా ఆయన అభివర్ణించారు.



# రెండో ఏఎన్ఎంల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలి

## – ఎమ్మెల్యే భట్టికి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ వినతి

**మధిర, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** రాష్ట్రంలో పనిచేస్తున్న 3500 రెండో ఏఎన్ఏం లను జీవో నెంబర్ 16 లో చేర్చి రెగ్యులరేషన్ చేసే విషయమై అసెంబ్లీలో ప్రస్తావించి, ముఖ్యమంత్రితో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని తెలంగాణా సెకండ్ ఏఎన్ఏం యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ సీఎల్పి నాయకులు మల్లు భట్టి విక్రమార్క కు విన్నవించారు. మధిరలోని భట్టి క్యాంప్ కార్యాలయం నందు భట్టిని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ అన్ని జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ గ్రామములో, వార్డు స్థాయిలలో ప్రజలందరికి తలలో నాలుకలాగా వ్యవహరిస్తూ మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి ప్రసవాలు, సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధుల నిర్మూలనకు తీవ్రంగా కృషి చేయుచున్నామన్నారు. 2020 నుండి విరుచుకుపడిన మహమ్మారి కోవిడ్–19 (కరోనా) ని అదుపు చేసే క్రమములో వ్యాధిపై పూర్తి అవగాహన కూడా రాని రోజుల్లో, ప్రపంచవ్యాప్తంగా మరణాల సంఖ్య అధికంగా ఉన్న సమయంలో వైద్య సిబ్బంది ప్రాణాలను సైతము లెక్కచేయకుండా, విధులే పరమావధిగా భావించి ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వ్యాధి కట్టడికి అవసరమైన సేవలను అందిస్తూ ముందువరుసలో నిలిచిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఆ క్రమంలోనే ఎంతోమంది ఏఎన్ఎంలు



మరణించి నప్పటికీ ప్రభుత్వం నుంచి వారికి ఎటువంటి సహాయం అందలేదన్నారు. కోవిడ్ టీకాలో రాష్ట్రంలో 4కోట్ల డోసులు వేయడంలో కృతకృత్యులమైన మమ్మల్ని పట్టించు కోవడం లేదని వారు వాపోయారు. తెలంగాణలో కాంట్రాక్టు వ్యవస్థను నిర్మూలించ డానికి విడుదల చేసిన జీవో నెంబర్ 16 లో చేర్చి తమను కూడా ఏటువంటి షరతులు లేకుండా రెగ్యులరేషన్ చేయాలని ఆమె ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు కూడా మా సమస్యలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, సిహెచ్ విజయ్ కుమారి, ఏఎన్ఎంలు కే రాజేశ్వరి, ఎం నాగమణి, జై విజయలక్ష్మి, సిహెచ్ సునీలా రాణి, బి శోభారాణి పాల్గొన్నారు.

# నిలకడలేని రాజకీయాలకు కేరాఫ్ కోట రాంబాబు

## – విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొండితోక జయకర్

**మధిర టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** మధిర నియోజకవర్గంలో నిలకడ లేని రాజకీయాలకు కేరాఫ్ డాక్టర్ కోట రాంబాబు మొదటి స్థానంలో ఉంటాడు. రాజకీయ పదవుల కోసం పార్టీ మారే రాంబాబు స్థాయికి మించి జిల్లాస్థాయి నాయకులను విమర్శించే అర్హత లేదని బిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు పై బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొండితోక జయాకర్ ఫైర్ అయ్యారు. నిబద్ధతలేని రాజకీయాలు చేస్తూ పార్టీలు మారే రాంబాబు తాతా మధు ని విమర్శించే స్థాయికి ఇంకా ఎదగలేదని, డాక్టర్ రాంబాబు ఎమ్మెల్యే సీటు కావాలని తాత మధుని అడిగాడు అప్పుడు మాత్రం తాత మధు స్థాయి తెలిసిందా ఇప్పుడు నీవు పార్టీలో నుండి వేరే పార్టీలోకి వెళ్తే ఆయన గురించి అబాకులు చావాకులు పేలుతావా...రాజకీయాల్లోకి రావటమే పదవి ఆశించి వచ్చిన సంగతి ప్రజలకు తెలియదా కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.గత ఎన్నికల్లో టిఆర్ఎస్ ఎమ్మెల్యే ఓటమికి నీవు కారణం కాదాడాక్టర్ కోట రాంబాబు నువ్వు స్థాయిని మరిచి మాట్లాడటం సరైనది కాదురాజకీయాల్లో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటం సరైన పద్ధతి కాదురాజకీయాల్లో ఎవరికి అంత తేలిగ్గా పదవులు రావు. ఓ సిద్ధాంతం, నిబద్దత కష్టపడి పనిచేసిన వారే రాజకీయాల్లో రాణిస్తారు అన్న సంగతి రాంబాబు గుర్తుంచుకోవాలి. విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పల్లెపోతు వెంకటేశ్వరరావు, బిక్కి కృష్ణ ప్రసాద్, బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగె శ్రీనివాస్ రావు, టీవీ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ వై వి అప్పారావు, మెండెం వెంకయ్య, బోయపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# వాలీబాల్ కిట్టు పంపిణీ చేసిన.. ఎంపీపీ రేగా కాళిక..

**కరకగూడెం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** క్రీడలు నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు తోడ్పడుతాయి ఎంపీపీ రేగా కాళిక కాలిక తెలిపారు.ప్రభుత్వ విప్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,పినపాక శాసనసభ్యులురేగా కాంతారావు ఆదేశాల మేరకు రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు కరకగూడెం మండల వ్యాప్తంగా ఉన్న వాలీబాల్ క్రీడాకారులకు రేగా విష్ణు మెమెరియబుల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోవాలీబాల్ కిట్టు ను పంపిణీ చేసిన ఎంపీపీ రేగా కాళికా బిఆర్ఎస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడలు ఆడడం వల్ల మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, క్రీడల ఆడడం వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఈ



సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ ఎలిపెద్ది శైలజ శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి పినపాక మండల కోపరేటివ్ డైరెక్టర్ రావుల కనకయ్య,స్థానిక సర్పంచ్ ఊకె రామనాథం, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పాయం నరసింహా రావు, పోలేబోయిన నర్సింహారావు, కొమరం విశ్వనాథం, పోలేబోయిన పాపక్క, భూక్యా భాగ్యలక్ష్మి, అరేం సాంబ–బిక్షపతి, తోలేం సావిత్రి–సారయ్య,బూర్గంపాడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు, కొంపెల్లి పెద్ద రామలింగం, పోగు వెంకటేశ్వర్లు బైరిశెట్టి చిరంజీవి, కొలగాని పాపారావు,తాటి వెంగళరావు,కాసు లావణ్య,గుడ్ల రంజిత్, సిద్ది సునీల్ కుమార్, గిద్దె సాయికిరణ్, సాధనపల్లి లక్ష్మీనారాయణ, దాసరి సాంబయ్య, యాకుబ్ ఖాన్, బొబ్బల నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# విద్యుత్శాఖ ఏడికి రైతు సంఘం వినతి

**కూసుమంచి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో. రైతు సంఘం నాయకులు మండలంలో వ్యవసాయ నికి పగటిపూట 12 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని. కూసుమంచి విద్యుత్ శాఖ



ఏడి కోక్యా నాయక్ కి కలిసి మెమోరాండం ఇవ్వటం జరిగింది. మొక్కజొన్న. మిర్చి. వరి పొలాలకు. వేరుశనగ. చెరుకు పంటలకు. సక్రమంగా నీరు అందని కారణంగా. రైతులు ఇబ్బంది పడుతున్నారని. పదేపదే కటింగులు లేని కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల షణ్మతరావు. ఎడవల్లి రమణారెడ్డి. రైతు సంఘం మండల కార్యదర్శి గంగాధర్. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాడు గన్యా నాయక్ పాల్గొన్నారు.

# మే 5, 7 తేదీలో భద్రాచలంలో ఆదివాసి జాతీయ సాంస్కృతిక సాంప్రదాయ సమ్మేళనం




**భద్రాచలం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** మే 5 7 తేదీలలో భద్రాచలం కేంద్రంగా ఆదివాసి జాతీయ సంస్కృతిక సంప్రదాయ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు .దేశవ్యాప్తంగా ఐదవ ,ఆరో షెడ్యూల్ ప్రాంతాల్లో సుమారుగా 15 నుండి 18 కోట్ల మంది ఆదివాసీలు ఈ ప్రాంతాల్లో ఉన్న అడవి, భూమి ఆసరాగా చేసుకుని గత వేలాది సంవత్సరాలుగా జీవిస్తున్నారు. ఆదివాసులు యొక్క సంస్కృతి, సాంప్రదాయాల ద్వారా వారికి కావాల్సిన జీవన మనుగడను, ఐక్యత,సుస్థిరత కాపాడుకుంటూ వస్తున్నాయి. నేటికీ 75 సంవత్సరాల స్వతంత్ర భారత అవనిలో ఆదివాసుల జీవన విధానం పట్ల, ఆదివాసులు యొక్క అభివృద్ధి పట్ల ఏ రకమైన పెను మార్పు జరగలేదనేది అక్షరసత్యంగా భావించాలి అని తెలిపారు. ఆదివాసి ప్రాంతంలో ఉన్న హక్కులు,చట్టాల కోసం సంస్కృతి, సాంప్రదాయ, ఉద్యమాల ద్వారా పరిష్కారం జరుగుతుందని, దీన్ని గుర్తు ఏరిగి అందరూ సమభావంతో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు భద్రాచలం మాజీ జెడ్పిటిసి గుండు శరత్, కొమరం అనిల్ కుమార్, మాజీ జెడ్పిటిసి కుంజ ధర్మారావు , భద్రాచలం మాజీ ఎంపీపీ గొంది బాలయ్య , ఉపాధ్యాయ సంఘం నాయకులు పునెం వీరభద్రం తెలియజేశారు. గిరిజన ప్రాంతాల్లో ఆదివాసుల యొక్క హక్కులు, చట్టాల కోసం ఉద్యమిస్తున్న ఆదివాసీ నేతల స్ఫూర్తితో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్న సంఘ నాయకులు జల్,జమీన్, జంగల్ కోసం విశాలమైనటువంటి ప్రజా ఉద్యమాన్ని సమిష్టిగా నిర్వహించడం ద్వారా మనం భావితరాలకు మన అభిప్రాయాలు మనవి చేసుకోవడం ద్వారా భవిష్యత్ తరానికి ఒక మంచి పునాదిని ఏర్పాటు చేసుకున్నట్లు అవుతుందని వారన్నారు. మధ్య భారతదేశంలో ఉన్న కోయ, గోండు, కొలాం, తోటి, ప్రధాన్, నాయక పోడు, కొండారెడ్డి, మన్నేవార్, చెంచు, భగత, కొండ కాపు,సవర, ఖోండు, మురియా, బైసన్ మురియా, ఓరాన్, సంతాల్, బిల్,ముండా, కరియా, తమారియా , జుహంగ్, బట్టర్, హల్బా, బైగా, సహారియా, అగారియా,కండ్,గుట్ట కోయ, రాచకోయ,లొంగదారి కోయ తదితర ఆదివాసి తగల యొక్క సంస్కృతి సాంప్రదాయాలు చారిత్రిక పరిణామ క్రమంలో కనుమరుగేయ పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఆదివాసులు యొక్క జీవన అస్తిత్వం, వారి యొక్క ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాల్సిన టువంటి ఎంతైనా ఉంది. దేశవ్యాప్తంగా మరి ముఖ్యంగా మధ్య భారతదేశం ఉన్నటువంటి ఆదివాసులు యొక్క సంస్కృతి సాంప్రదాయాల ప్రేరణగా ఒకే వేదికపై తీసుకురావాల్సిన సంకల్పంతో 2023 మే 5 నుండి 7 భద్రాచలం కేంద్రంగా గుస్సాడీ, దండారి, కోయ రేల పాటలు, డోలు కోయలు, లక్ష్మీ దేవరులు, ధీంసా, బైసన్ మురియా ఆటపాటలు, ఈశాన్య రాష్ట్రాల ఆదివాసి నృత్యాలతో భారీ ఆదివాసి సంస్కృతి మేళకు సన్నద్ధం చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రభుత్వ యాతర్ర సంస్థలు, ఆదివాసి సంఘాలు, ఆదివాసిశ్రేయోభిలాషులు, మేధావులు, విద్యార్థులు, ఆదివాసి సాంస్కృతిక సంస్థలు, ఆదివాసి ప్రజా ప్రజల సహకారంతో మహోన్నతమైనటువంటి కార్యక్రమాన్ని భద్రాచలం కేంద్రంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ మేలా -2023 కార్యక్రమం అధ్యక్షులుగా మాజీ జెడ్పిటిసి గుండు శరత్, ఉపాధ్యక్షులుగా కొమరం అనిల్ కుమార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా సోడే వెంకట్ గౌరవ సలహాదారులుగా కుంజ ధర్మారావు, నిర్వహణ కమిటీ ఇన్చార్జిగా, మాజీ ఎంపీపీ గొంది బాలయ్య, ఏర్పాట్ల కమిటీ ఇన్చార్జిగా పునెం వీరభద్రం, మీడియా ఇన్చార్జిగా వజ్జ జ్యోతిబసు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోడి నాగరాజు, తెల్లం రఘు, మహేష్, సనప ప్రశాంత్, కనితి రాధా, కోడి దేవి, కొరస నరేష్, కొనసా చిట్టిబాబు దొర,రమేష్ పలువురు నాయకులు హాజరై తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

### తెలంగాణ గిరిజన గురుకుల ప్రతిభ జూనియర్ కళాశాలలో

## 2023-24 ఇంటర్ ఫస్ట్ ఇయర్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



**దమ్మపేట, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా నడుస్తున్న ప్రతిభా కళాశాలలో ఈ విద్యా సంవత్సరంకుగాను(2023-24) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు స్థానిక దమ్మపేట గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ. సూతకాని శ్యాం కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ ఎంట్రన్స్ పరీక్ష రాయడానికి ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులు అర్హులు. ప్రవేశ పరీక్షలో మంచి మార్కులు సాధించి సీటు సంపాదించిన విద్యార్థులకు ఇంటర్ విద్యతోపాటు నీట్, ఐఐటి కోచింగ్ నిపుణులైన అధ్యాపకులచే అందించ బడడంతో పాటు అనేక రకాల అధునాతన సౌకర్యాలు కళాశాలలలో కల్పిచడం జరుగుతుందని, అలాగే ఐఐటీ, నీట్ లలో సెలెక్ట్ అయిన వారికి వివిధ రకాలుగా గురుకులం ప్రభుత్వ ద్వారా ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలియజేశారు. ఆన్లైన్లో అప్లై చేసుకొనుటకు ఆఖరి తేదీ ఫిబ్రవరి 17, 2023. ఎంట్రన్స్ పరీక్ష తేదీ మార్చి 12,2023. అప్లై చేసుకొనే అభ్యర్థులు మీ సమీపంలో ఉన్న ఏదైనా మీసేవ సెంటర్ నుండి ₹దరఖాస్తు రుసుము ₹100 రూపాయలు చెల్లించి అభ్యర్థులు ఫోటో ఆధార్ కార్డు సమర్పించవలెనని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారికి 1.5 లక్షలు,పట్టణ ప్రాంతాల్లో వారికి 2లక్షలు ఉండాలి తెలియజేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రతిభ జూనియర్ కళాశాలతో పాటు దమ్మపేట గిరిజన గురుకుల కళాశాలలో ఎంపీసీ మరియు బైపిసి గ్రూపులకు అప్లికేషన్ చేసుకోవాలని, ఏదైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రి నంబర్ 9121174434 కి కాల్ చేయవొచ్చు అని లేదా దగ్గరలో గల గిరిజన సంక్షేమ గురుకులం లో తెలుసుకోవొచ్చని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్ తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ లో మైనారిటీలకు అన్యాయం

### – మైనారిటీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 1 (మనం ప్రతినిధి) :** భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో మైనారిటీ మంత్రిత్వ శాఖ కు కేవలం 3097.60కోట్లు కేటాయించి మైనారిటీ లకు తీవ్రమైన అన్యాయం చేసారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు అధ్యక్షులు యాకుబ్ పాషా పెదవి విరిచారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మైనారిటీలను ఆర్థికంగా, విద్యాపరంగా తొక్కి పెట్టాలనే ఉద్దేశం తో మైనారిటీ ఉపకార వేతనాలను రద్దు చేయటంతో పాటు మౌలానా ఆజాద్ యూనివర్సిటీ ద్వారా గత కొన్నేళ్లుగా అందిస్తున్న ఫెలోషిప్ ను కూడా రద్దు చేయటం జరిగిందని ఘాటుగా విమర్శించారు. బిజేపి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఒక్క పథకం కూడా మైనారిటీలకు అమలుకు నోచుకోలేదని యాకుబ్ పాషా అసంతృప్తి వ్యక్తం చేశారు.

## కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ బీజేపీ పాలిత రాష్ట్రాల బడ్జెట్

### – విభజన హామీలను పూర్తిగా విస్మరించారు

### – సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 1 (మనం ప్రతినిధి) :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టి బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు, బీజేపీ పాలిత రాష్ట్రాలు, ఎన్నికలు జగరబోయే రాష్ట్రాల కోసం ప్రవేశపెట్టి బడ్జెట్గానే ఉందని, ఈ బడ్జెట్ వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు ఎలాంటి ఉపయోగం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా పేర్కొన్నారు. కేంద్రం ఆర్థిక శాఖ మంత్రి సీతారామన్ బుధవారం ప్రవేశపెట్టి 2023-24 బడ్జె ఆయన స్పందిస్తూ బడ్జెట్ అంశాల్లో నిరుద్యోగులు, రైతాంగ సంక్షేమానికి సంబందించిన అంశాలను పొందుపర్చకపోవడం సరైందికాదన్నారు. దాన్యం కోనుగోలు ప్రోత్సాహాన్ని తగ్గించి, క్రాఫ్ ఇన్సూరెన్సుకు కోత పెట్టడంతోపాటు మార్గెట్లో రైతుల ఉత్పత్తులకు బడ్జెట్లో కోతలు పెట్టి రైతాంగానికి అన్యాయం చేశారని, ఉపాధిహామీ పథకంలో భారీ కోత పెట్టి పేదలకు అన్యాయం చేశారన్నారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే అంశాన్ని పొందుపర్చకుండా యువతను నిరాశపర్చారని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్శిటి వంటి రాష్ట్ర విభజన హామీల విస్మరించారని పేర్కొన్నారు. జీఎస్టీలో రాష్ట్రాలకు రావాల్సిన వాటాల పెంపుదలకు సంబందించి ప్రస్తావన లేకపోవడం దుర్మార్గమైందన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడటానికి ఎలాంటి చర్యలు లేవని, మొత్తంగా ఈ బడ్జెట్ పేదలను కొట్టి ఆదాని, అంబానీల వంటి కార్పొరేట్ దిగ్గజాలకు పంపిచపెట్టే విదంగా రూపొందించారని, ఈ బడ్జెట్ వల్ల అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉందనిపేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది

### – బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 1 (మనం ప్రతినిధి) :** 2023- 24 బడ్జెట్ మీద బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్‌మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులు , మధ్యతరగతి అనుకూల ఉత్తమ బడ్జెట్. బడ్జెట్ మొత్తం 45 లక్షల కోట్ల బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 1.25 లక్షల కోట్లు, హైవే రోడ్లకు 2.70 లక్షల కోట్లు, రైల్వే రంగానికి 2.41 లక్షల కోట్లు విద్యారంగానికి 1.12 లక్షల కోట్లు, పీఎం ఆవాస్ యోజన కింద 79 వేల కోట్లు ,గ్రామీణ అభివృద్ధి కొరకు 1.60 లక్షల కోట్లు ఇలా అన్ని శాఖలకు కేంద్ర బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించడం జరిగింది. అదే కాకుండా ఆదాయపన్నును 7 లక్షల రూపాయలు వరకు ఆదాయ పన్నుంచి మినహాయించడం జరిగినది.కేంద్ర బడ్జెట్లో అన్ని రంగాలకు భారీగా నిధులు కేటాయించినందుకు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అభినందనలు .బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాలకు గడువు పెంపు

### – భద్రాద్రి జిల్లా మైనారిటీ అధ్యక్షులు యండి. యాకూబ్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 1 (మనం ప్రతినిధి) :** మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో ఈ విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం వరకు అడ్మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోడానికి గడువు తేదీ పిభ్రవరి 15 వరకు పొడిగించినట్లు భద్రాద్రి జిల్లా మైనారిటీ అధ్యక్షులు యండి. యాకూబ్ పాషా మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లందు, పాల్వంచ, భద్రాచలం లో బాలురకు పాఠశాలలు మరియు కళాశాలలు ఉన్నాయని అలాగే బాలికలకు బూర్గంపహాడ్, సారపాక, అశ్వరావుపేట, పాల్వంచ లలో పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని ఈ యొక్క పాఠశాల, కళాశాలల్లో కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్యతో పాటు భోజన సదుపాయాలు కూడా కల్పించడం జరుగుతుందని ఆసక్తి గల తల్లిదండ్రులు తమ పిల్లల వివరాలతో ఫిబ్రవరి 15లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా లో గల మైనార్టీ వర్గాలకు చెందిన ముస్లింలు, క్రైస్తవులు, బౌధులు, జైనులు, సిక్కులు, పార్షియులతో పాటు ఇతరులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకై 8520860785 నంబర్ కు సంప్రదించాలని సూచించారు.

# సవాళ్ళకు సమాధానం లేని బడ్జెట్

**– ఉపాధికి కోత, వ్యవసాయానికి పెంచింది లేదు**
**– ద్రవ్యోల్బణం బూ ధరల బాధలు మామూలే**
**– సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :**
మాటల్లో ఘనం, కేటాయింపుల్లో తిరోగమనం. దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళకు సమాధానం దొరకని కేంద్ర బడ్జెట్ అని సి.పి.ఎం. ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రానికి ఖమ్మం జిల్లాకి కొత్త ప్రతిపాదనలేమీ లేకపోగా గతంలో హామీ యిచ్చిన వాటి ఊసే లేదన్నారు. 45,03,097 కోట్లతో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2023బూ24 కేంద్ర బడ్జెట్లో గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీకి గతానికంటే 30 వేల కోట్లు తగ్గించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని (2022 నాటికే) ఊదరగొట్టిన బిజెపి విధానాల వలన అప్పులు, ఆత్మహత్యలు రెట్టింపు అయినాయని అన్నారు. కనీసం ఈ బడ్జెట్లో ఒక్క రూపాయి పెంచలేదన్నారు. వ్యవసాయ ఉపకరణాల రేట్లతో పోల్చుకుంటే గతాని కంటే కేటాయింపులు తగ్గాయని, మద్దతు ధరల చట్టం ఊసే లేదన్నారు. మన ఆర్థిక వ్యవస్థ 5వ స్థానంలో ఉందని గప్పాలు కొడుతున్న నోటితోనే 81 కోట్ల మంది ఆకలి బాధితులకు అన్న యోజన కొనసాగిస్తామని చెప్పటం, ఆకలి సూచీలో 191 దేశాల్లో 140వ స్థానంలో ఉండటం, ఆరోగ్యంలో 66వ స్థానం, విద్యలో 33వ స్థానంలో ఉండటం మన అభివృద్ధి డొల్లతనాన్ని సూచిస్తుందన్నారు. దేశానికున్న 137 లక్షల కోట్ల అప్పుకు ఈ బడ్జెట్ 11 లక్షల కోట్లు వడ్డీలకే పోతుందన్నారు. విద్య, వైద్య రంగాలకు కేటాయింపులు తగ్గాయని, ఉత్పాదక, ఉపాధి రంగం కేటాయింపులు లేవన్నారు. కార్పొరేట్లకు 12 లక్షల కోట్లు మాఫీ చేసిన బిజెపి ప్రభుత్వం రైతు రుణమాఫీకి 2 లక్షల కోట్లు కేటాయించటానికి సిద్ధంగా లేదన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, భద్రాచలంబూకొవ్వూరు రైల్వేలైన్, విభజన హామీల ఊసేలేదన్నారు. వేతన జీవులకు 7 లక్షల వరకు ట్యాక్స్ మినహాయింపు చిన్న ఊరట అయినా కేవలం 35 వేల కోట్లు మాత్రమేనన్నారు. మధ్య, చిన్న, సూక్ష్మతరహా (ఎం.ఎస్.ఎం.ఇ.) పరిశ్రమలకు 20 శాతం పన్ను మినహాయింపు యివ్వటం కంటి తుడుపు చర్యేనని, కార్పొరేట్లకు మాత్రం 10 శాతం తగ్గించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

# అధికారుల నిర్లక్ష్యం

– ముందుకు సాగని మన ఊరు మన బడి పనులు

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :**
రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిర్మించేందుకు లక్షల్లో డబ్బులు వెచ్చించి ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో ఏ ఒక్క పాఠశాల ప్రారంభానికి పూర్తికాలేదని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అసహనం వ్యక్తం చేశారు . బుధవారం మండలంలోని మర్కోడు పంచాయితీ ఎంపీపీఎస్ పాఠశాలలో తనిఖీ చేశారు పాఠశాల పనులు ప్రారంభం కాలేదని హెచ్ఎం హరినాద్ ని అడగగా పాత భవనం మరియు భవనంపై విద్యుత్ వైర్లు ఉండడంతో కాంట్రాక్టర్ ముందుకు రావడంలేదని తెలిపారు దీంతో ఆమె సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడడంతో అధికారులు స్పందించి త్వరితగతిన పాత భవనం మరియు వైర్లు తొలగించి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు మండలంలోని ఎనిమిది పాఠశాలలు మన ఊరు మనబడి ప్రణాళికలో ఎంపికయ్యాయి కానీ పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యంతో ఏ ఒక్క పాఠశాల కూడా ప్రారంభానికి పూర్తి కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి



పాఠశాల భవనాలు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ పాఠశాల హెచ్ఎం హరినాథ్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల హెచ్ఎం చెన్నై శ్వరరావు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నరసింహారావు,నాయకు ఖాయమ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

**– బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు**

**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం బ్యూరో) :**
భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం ఆబ్క ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన ఖమ్మం నగరంలోని హోటల్ వంశీ నందు జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు శ్రీ మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అందుకు తగ్గట్టుగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని, పోలింగ్ బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.కమ్యూనిస్టుల హత్య రాజకీయాలు ఖమ్మం జిల్లా ప్రజలకు తెలిసిందేనని, గ్రామ గ్రామాన కమ్యూనిస్టులు అభివృద్ధిని ఏ విధంగా అడ్డుకున్నది హత్య రాజకీయాలను ఏ విధంగా ప్రోత్సహించినది చర్చించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.ఈనెల 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు స్ట్రీట్ కార్నర్ మీటింగ్ల పేరుతో ప్రతి శక్తి కేంద్రంలో కూడా సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచనున్నట్టు తెలిపారు.కెసిఆర్ కేటీఆర్ పర్యటనలో ఉన్నప్పుడు నాయకులను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించటం అన్యాయమని, మరొకసారి పోలీసులు ఈ విధంగా అక్రమంగా అరెస్టులు చేసినట్లయితే, ఈసారి ప్రధానమంత్రి హైదరాబాద్ పర్యటన సందర్భంగా హైదరాబాద్ కేంద్రంగా ఉండే సీఆర్పీఎఫ్, సీఐఎఫ్, బీఎస్ఎఫ్ బలగాలు రంగంలోకి దిగి ఎమ్మెల్యేలు అని కూడా చూడకుండా అరెస్టు చేయవలసి ఉంటుందని హెచ్చరించారు.కిసాన్



మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ లక్ష రూపాయలు లోపు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పైన పోరాటంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లాలో ముందుందని, రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఖమ్మం జిల్లా ప్రజలు అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ కడగంచి రమేష్ , ఖమ్మం జిల్లా సహ ఇంచార్జ్ శ్రీ విద్యాసాగర్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి నరేంద్ర రావు, రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు , పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర , జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్యామ్ రాథోడ్, రుద్ర ప్రదీప్, నున్న రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, ఇతర జిల్లా పదాధికారులు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు

# ఎస్.బి. ఐ.టి.లో ఎంటర్ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ పై శిక్షణా కార్యక్రమం




**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :**
జిల్లా పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం ఎస్.బి. ఐ.టి.ఇంజనీరింగ్ కళాశాల లో ఎంటర్ప్రెన్యూర్ షిప్ డెవలప్ మెంట్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులు గా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి కె. అజయ్ కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజర్ సాగరిక జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి మీనాక్షి హాజ్యారయ్యారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఎం.బి. ఎ విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుంద న్నారు. చదువు పూర్తయి న తర్వాత వారు ఉద్యోగ అన్వేషణ లో వెళ్లకుండా సొంతం గా ఒక పరిశ్రమ ను ఏర్పాటు చేసుకుని తనతో పాటు మరికొంత మంది నిరుద్యోగుల కు ఉపాధి కల్పించ వచ్చని అన్నారు.అనంతరం అతిథులు పరిశ్రమ స్థాపించేందుకు దానికి అనుసరించాల్సిన విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అదేవిదంగా ఆయా రంగాలలో ఎం.ఎస్.ఎం.ఈ.ఆర్థిక సహకారం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ లావణ్య, కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రీ, ప్రిన్సిపాల్ డా.జి.రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. గంధం శ్రీనివాసరావు,అకడమిక్ డైరెక్టర్లు డా. ఎ.వి.వి. శివ ప్రసాద్,డా.జి. సుభాష్ చందర్,డా. జె. రవీంద్ర బాబు,జి. ప్రవీణ్ కుమార్,ఎం.బి. ఎ. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన కుటుంబాలకు అండగా వైఎస్ షర్మిల

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :**
ఖమ్మం రూరల్ మండలం లోని పోలేపల్లి గ్రామానికి చెందిన యోహాను అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందారు వైఎస్ఆర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి వ్యక్తిగత సహాయకుడు నంద్యాల రవీందర్ రెడ్డి చేతుల మీదిగా వారి కుటుంబానికి 25 వేల రూపాయలు అందజేశారు. కామంచికల్లు గ్రామానికి చెందిన దాసరి పాపయ్య అనారోగ్యానికి గురై స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని షర్మిల రెడ్డి వ్యక్తిగత సహాయకులు రవీందర్ రెడ్డి పరామర్శించారు. దాసరి పాపయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి షర్మిలా రెడ్డి తరపున 5000 రూపాయలు నగదు అందజేశారు. అలాగే పరామర్శించిన వారిలో సిపిఐ పాలేరు నియోజకవర్గం నాయకులు మాజీ ఎంపీటీసీ కాలింగ మోహన్ రావు కామంచికల్ గ్రామ సిపిఐ నాయకులు కాలింగ ఉపేందర్ యువజన సమైక్య నాయకులు శ్రీకాంత్ తదితరులు మండల రూరల్ మండల అధ్యక్షులు వెంకయ్య ప్రధాన కార్యదర్శి యాలాద్రి వెంకన్న వీరయ్య మణి వెంకన్న గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# తారకరత్న కోలుకోవాలని పూజలు చేసిన టీడీపీ నాయకులు

**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :**
ఈరోజు ఖమ్మం తెలుగు యువత ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొని గుండె నొప్పితో యాత్రలో అస్వస్థకు గురైన నందమూరి తారకరత్న వెంటనే కోలుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం పక్కన ఉన్న శ్రీ కోదండ రామాలయంలో తెలుగు యువత నాయకులు నల్లమల్ల రంజిత్ ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించడం జరిగింది ఈ పూజ కార్యక్రమంలో గుత్తా సీతయ్య సాన బోయిన శ్రీనివాస్ గౌడ్ తాళ్లూరి శ్రీనివాస్ మేకల సత్యవతి నున్న నవీన్ చౌదరి నున్న తాజుద్దీన్ వై జేమ్స్ గుడిపూడి నాగేశ్వరావు గోపి శంకర్ మధు తారక్, చంద్రశేఖర్, రాము, రాజేష్, సతీష్, అభి, నాగరాజు, రాజ్ కుమార్, శరత్,వడ్డె లక్ష్మి, మంగమ్మ, కోటి, గోపి, నవీన్ తదితరులు పాలొగొన్నారు



# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల మెరుగుదలకై పోరాడుదాం

## – పెండింగ్లో ఉన్న బెనిఫిట్స్‌ను మంజూరు చేయాలని ప్రదర్శన ధర్నా : ఐఎఫ్‌టియు

**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** భవన్ నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షలు గా ఉన్నటువంటి కార్మికుల సమస్యల పరిష్కరించాలని 12 లక్షల మంది లేబర్ కార్డులు కలిగి ఉన్నప్పటికీ సుమారు 8 లక్షలు లక్షల పైగా కార్మికులకు పెండింగు బకాయిలను సత్వరమే విడుదల చేయాలని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న మరియు ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈరోజు భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కై రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో పైవారు పాల్గొని మాట్లాడుతూ కార్మికులు చేసినటువంటి పోరాటాల ఫలితంగా సంక్షేమ బోర్డు ఏర్పడి అనేక సంవత్సరాల అయినప్పటికీ ఆ రోజున ఉన్నాటువంటి రేట్ల ప్రకారము కార్మికుడి సహజ మరణానికి లక్ష రూపాయలు అదేవిధంగా పెళ్లికానుకగా డెలివరీ బెనిఫిట్స్ కు 30 వేల చొప్పున యాక్సిడెంట్ లో చనిపోయిన కార్మికుడికి ఆరు లక్షల 30వేయిల చొప్పున ఆరోజు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది కానీ నేడు దేశంలో గాని రాష్ట్రంలో గానే నిత్యవసర వస్తు ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి కార్మికుల జీవన విధానం కూడా చాలా దుర్భారంగా ఉన్నవి కార్మికులకు పని దొరకక పస్తులున్నటువంటి పరిస్థితి ఉన్నది కావున ఈరోజు ఉన్నటువంటి రేట్ల ప్రకారము సహజవరణానికి ఇస్తున్నటువంటి బెనిఫిట్స్ ని 5 లక్షలకు ఇవ్వాలని ప్రమాద సమయంలో మరణించిన కార్మికుడికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రసూతి మరియు వివాహ కానుకలు లక్ష రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది జిల్లాలో ఖాళీగా ఉన్న లేబరు ఆఫీసర్ పోస్టులు భర్తీ చేయాలని అదేవిధంగా అర్హులైనటువంటి కార్మికులకు డబుల్ బెడ్ రూములు 60 సంవత్సరాలు దాటిన కార్మికుడికి 6000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కార్మికులను సమీకరించి లేబర్ కమిషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వం హెచ్చరించడం జరిగింది. ఈ ప్రదర్శన ధర్నా కార్యక్రమంలో ప్రగశీల భవనిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు. గోసూ పుల్లయ్య పేరబోయిన వెంకన్న మరియు గుగులోతు పటేల్ లెనిన్ ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ రామ్ దాస్ శరత్ భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు కోటేశ్వరరావు వెంకటేశ్వర్లు ప్రభాకరు శ్రీను చైతన్య దాసు వీరబాబు సైదారావు తదితరులు పాల్గొన్నారు



# వంచనా శిల్పం కేంద్ర బడ్జెట్

## – ఆప్ ఖమ్మం జిల్లా కన్వీనర్ నల్లమోతు తిరుమల రావు

**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** ప్రజలను, మధ్యతరగతి కుటుంబాలు, వేతన జీవులు,పెన్షనర్లను వంచించేలా కేంద్ర బడ్జెట్ ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా కన్వీనర్ నల్లమోతు తిరుమల రావు నేడు ఒక ప్రకటనలో ధ్వజం ఎత్తారు.ప్రజల్ని మరింత పేదరికంలో కూరుకుపోయోలా నేడు పార్లమెంటు లో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందనిఆయన విమర్శించారు.2.5లక్షలనుండి 3లక్షలకు ఆదాయపన్ను శ్లాబును పెంచడం వలన కేవలం 50వేల రూపాయలు ప్రయోజనం ఏమాత్రం ఉపయోగం లేనిదని,నేడుపెరిగినధరలు, ద్రవ్యోల్బణం,డాలర్ మారకం విలువ పడిపోవడం,ప్రత్యక్ష,పరోక్ష పన్నుల బాదుడును బేరీజు వేసిచూసుకుంటే ఈ పెరుగుదల ఏమూలకీ సరిపోదని ఆయన పేర్కొన్నారు.చట్టబద్ధంగా ఆర్థికంగా వెనుకబడిన వారిగుర్తింపుకు 8లక్షల రూపాయలు ఆదాయం పరిమితి విదించినప్పుడు,అదిపన్ను రాయితీకి ఎందుకు వర్తించదని ఆయన ప్రశ్నించారు?.40లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన దేశ బడ్జెట్ లో ఎలాంటి అభివృద్ధి సూచికలు లేనిరక్షణ రంగానికే 5.49లక్షలకోట్లు కెంటాయించారని,అదే 80శాతం దేశ ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగం కు కేవలం1.54లక్షల కోట్లు మాత్రమే కెటాయించారని,అదే దేశాభివృద్ధికి కీలకమైన విద్యారంగం కు మొత్తంబడ్జెట్ లో 4శాతంకూడా లేదని అన్నారు.ఈరోజు కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులను వంచించేదిగా,అంకెలు మార్పుతో కూడిన వారించినా శిల్పం తప్ప మరేం లేదని ఆయన విమర్శించారు.

# ఆళ్లపాడు గ్రామంలో గోపాల మిత్ర క్యాంపు విజయవంతం



**బోనకల్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** మండలంలో ఆళ్లపాడు గ్రామంలో జరిగిన గోపాల్ మిత్ర క్యాంపును సర్పంచ్ మర్రి తిరుపతిరావు చేతుల మీదుగా బుధవారం ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా మండలం పశు వైద్యాధికారి పి. నాగేశ్వరావు మాట్లాడుతూ 28 నల్ల పశువులకు 10 తెల్ల పశువులకు, గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స మరియు మందులు ఉచితంగా అందించడం జరిగింది. గేద దూడలకు నట్టల మందులు త్రాగించడం జరిగినది. ఈ కార్యక్రమానికి గ్రామంలోని రైతులు బుంగ లక్ష్మయ్య , మరిదు వెంకటేశ్వర్లు గారు, మోదుగు రమేష్ పాల్గొన్నారు.మరియు పశువైద్య సిబ్బంది గోపాల్ మిత్ర సూపర్వైజర్ మోతుకూరి వెంకటేశ్వర్లు , లైవ్ స్టాక్ అసిస్టెంట్ నాగేంద్ర కుమార్. గ్రామ గోపాల మిత్రులు అశోక్, నాగేశ్వరావు తదితరులు రైతులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి

## – జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం బ్యూరో) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపించిదని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ బుధవారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బడ్జెట్ సామాన్య మధ్య తరగతి ప్రజల బతుకులను చిద్రం చేసేలా ఉందని తెలిపారు. రాష్ట్ర పునర్వవిభజన చట్టంలో పేర్కొన్న ఒక్క అంశం పై బడ్జెట్ లో ఊసే లేదని పేర్కొన్నారు. బడ్జెట్ కార్పొరేట్ వర్గాలను సంతృప్తి పరచేల ఉందని ఆరోపించారు. దేశంలో కీలకమైన వ్యవసాయ రంగానికి తగిన కేటాయింపులు లేవనీ రైతుల దివాలాకు,ఆత్మహత్యలకు కారణంగా మారిన మార్కెట్ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర ఊసే లేదని 3 నల్ల వ్యవసాయ చట్టాల రద్దు గురించి ప్రస్తావన లేదని అన్నారు. నిరుద్యోగ సమస్య కు పరిష్కారం లేదని, కోట్ల మంది ఉపాధికి అర్రులు చేస్తుండగా ,మూడెండ్లలో 38 వేల ఉద్యోగాలు అని హామీ ఇచ్చి. నిరుద్యోగుల ఆశల మీద నిప్పులు పోశారని తెలిపారు. ద్రవ్యోల్బణం,బడ్జెట్ లోటుల తగ్గింపు కు ఏ పరిష్కారం చూయించలేదని పేర్కొన్నారు. మధ్య తరగతి అదాయస్తుల టాక్స్ పరిమితి 5లక్షల నుంచి 7 లక్షలకు పెంచారని అన్నారు.దానిని మరింత గా 15 లక్షలకు పెంచాలన్నారు కార్పొరేట్ వర్గాల మీద టాక్స్ లు తగినంత వేయకుండా,మధ్య,చిన్న తరగతి వర్గాల వినియోగ వస్తువుల ధరలు పెంచారని అన్నారు. అదాని లాంటి బడా కార్పొరేట్ వర్గాలకు ప్రభుత్వ ఆస్తులను దోచిపెట్టే విధానాలకు ఎర్ర కార్పెట్ పరచినది ఈ బడ్జెట్ అని అన్నారు.రాష్ట్రంలో బయ్యారం ఉక్కు కర్మాగారం కు ,ఇతర ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు లేదు రైల్వే లైన్స్ పొడిగింపు,కోచ్ ఫ్యాక్టరీ విషయాలలో కూడా తెలంగాణా,ఆంధ్ర రాష్ట్రాల కు అన్యాయం జరిగిందని తెలిపారు. ఇది ఎలక్షన్ ల కోసం ప్రవేశ పెట్టిన అంకెల గారడీ తప్పా సామాన్య మధ్య తరగతి ప్రజలు బతుకుల్లో వెలుగులు నింపలేదని పేర్కొన్నారు.కర్ణాటక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కర్ణాటక కు బడ్జెట్లో కేటాయింపులు చేశారని తెలిపారు.ఈ బడ్జెట్ అంకెల గారడి మాత్రమేనని, గిరిజన యూనిర్సిటీల మాటే ఎత్తకపోవడం కేంద్ర ప్రభుత్వానికి వారి పట్ల ఉన్న చిత్త శుద్ధి ఏంటో అర్థం అవుతుందని ఆరోపించారు.



# విశ్వకర్మలను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం హర్షణీయం

**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :**



విశ్వకర్మల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పేరుతో సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని విశ్వకర్మల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు శ్రీనివాస్ విశ్వకర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వకర్మలను రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించక పోయినా కేంద్ర ప్రభుత్వం గుర్తించినందుకు యావత్ విశ్వకర్మలుగా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరచి విశ్వకర్మ కార్పొరేషన్, విశ్వకర్మ టెక్నోహబ్స్, విశ్వకర్మ ఇండస్ట్రియల్ కారిడార్స్, విశ్వకర్మ బంధు, 50 సంవత్సరాలు నిండిన విశ్వకర్మ వృత్తి కళాకారులకు పెన్షన్ వెంటనే కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# రైతులు, పేదలు, చిరు వ్యాపారులకు మేలు చేసే విధంగా బడ్జెట్ ఉంది

## – బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ

**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** కేంద్రం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ పట్ల భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.ఇది పూర్తిగా రైతులకు, పేదలకు, చిరు వ్యాపారులకు మేలు చేసే విధంగా ఉందని అన్నారు, వ్యవసాయ రంగానికి 20 లక్షల కోట్ల రూపాయలు రుణాల రూపంలో మంజూరు చేయబడటం హర్షించదగ్గ విషయమని రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని,

ప్రస్తుతం ఉన్న పన్ను మినహాయింపు పరిమితిని రూ.7లక్షలకు పెంచుతున్నట్లు స్పష్టం చేశారు.

రూ.9 లక్షలు ఆదాయం పొందే ఓ వ్యక్తి ఏడాదికి ప్రస్తుతం రూ.60 వేలు పన్ను చెల్లిస్తుండగా కొత్తగా తీసుకొచ్చే శ్లాబులతో రూ.45 వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు..

దేఖో అప్నా దేశ్ పథకం

ఫార్మా రంగ అభివృద్ధి ప్రత్యేక పథకం

మేకిన్ ఇండియా, మేక్ ఏ వర్క్ మిషన్ ప్రారంభం

మహిళలు, బాలికల కోసం సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకం

మహిళల కోసం అధిక వడ్డీతో ప్రత్యేక పొదుపు పథకం

దళితుల అభివృద్ధికి ప్రత్యేక పథకం

నిరుద్యోగులకు అండగా ఉండేలా కొత్త పథకం తీసుకొస్తామని నిర్మలా సీతారామన్ తెలిపారు. 47 లక్షల మంది నిరుద్యోగుల కోసం పాన్ ఇండియా నేషనల్ అప్రెంటిస్ షిప్ స్కీంను తీసుకొస్తామని.. మూడేళ్ల పాటు ఆఖీ ద్వారా వారికి సాయం చేస్తామన్నారు. అలాగే యువతలో నైపుణ్యాలు పెంచేలా.. ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0ను ప్రారంభిస్తామన్నారు ఇటువంటి పథకాలు దేశాన్ని అభివృద్ధిలో ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలపబోతున్నాయని ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ అన్నారు

# పేదలు గుడిసెలు వేసుకున్న ప్రభుత్వ భూమికి పట్టాలు ఇవ్వాలి

**– ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి – తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం – తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం**

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 1 (మనం ప్రతినిధి) :** 137/1 ప్రభుత్వ భూమి లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఇంటి స్థలాల పోరాట కమిటీ నాయకులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వెంకటేశ్వర కాలని నుండి చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయం వరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రేపాకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, ఇంటి స్థలం, ఇండ్లు లేక, పేదలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ, ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూం నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పే అభివృద్ధి కాగితాల్లో ఉందని విమర్శించారు, ప్రజలకు ఇండ్లు, విద్య, భూమి, వైద్యం అందినప్పుడే నిజమైన అభివృద్ధి అన్నారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరరపు కనకయ్య లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే స్పందించి కొమరం భీం కాలని లో నివసిస్తున్న పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, మంచినీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు, సీఐటీయూ జిల్లా నాయకులు భూక్యా రమేష్, వీరన్న, ఐద్వా నాయకురాలు ఎస్ లక్ష్మి,ఈసం రాంబాబు, బాలక్రిష్ణ, ప్రేమ్ కుమార్, జబ్బ సంధ్యారాణి, రాము, సిద్దెల రాములు, పూజారి నాగమణి, వీరమ్మ, రామకోటమ్మ, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.





# డీలర్ల తోడ్పాటుతోనే హెచ్పి కంపెనీ విజయం

**– వరంగల్ జోన్ హెచ్పీసీఎల్ ,సిఆర్ఎం శ్రీ రావు సిద్ధార్థ**

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** హెచ్పి కంపెనీకు డీలర్లు ఇచ్చిన తోడ్పాటు వినియోగదారులకు వారు కలిగించిన నమ్మకంతోనే విజయ పథంలో కొనసాగుతుందని, వరంగల్ జోన్ హెచ్పీసీఎల్ ,సిఆర్ఎం శ్రీ రావు సిద్ధార్థ అన్నారు. బుధవారం ఏదులాపురం పరిధిలోని శ్రీ శేషాద్రి ఆటో ఫీల్స్ లో హెచ్ పి సి ఎల్ పానీ వాటర్ బాటిల్స్ను కొత్తగా మార్కెట్లోకి లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్పీ సంస్థ ఆయిల్స్ ,పెట్రోలియం, డీజిల్ ఎలక్ట్రికల్ తో పాటు తదితర రంగాల్లో తన విజయకేతనాన్ని ఎగరవేస్తూ వినియోగదారుల మన్ననలను పొందిందన్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన పరిశుభ్రమైన నీరుని అందించాలనే సంకల్పంతో వాటర్ బాటిల్స్ ను కంపెనీ ద్వారా విడుదల చేస్తున్నట్టు తెలిపారు. హెచ్పి కంపెనీపై మీకున్న నమ్మకానికి తీసిపోని విధంగా పానీ బాటిల్ ఉంటుందన్నారు. ప్రజలు ఆదరించాల్సిందిగా కోరారు .డీలర్లు ఇప్పటివరకు అందించిన సహాయ సహకారాలను దీనిపై కూడ అందించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత విచ్చేసిన హెచ్పిసిఎల్ ఆఫీసర్లకు మేళ తాళాలు, పుష్పగుచ్చాలు పూర్ణకుంభంతో పురోహితుల నడుమ నాగబత్తిని రవి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజన్ జోన్ హెచ్ పి సి ఎల్ ఆఫీసర్లు పద్మావతి, అపూర్వ, రిటైల్ ఇంజనీర్ హరీష్ ,ఏఆర్బి సంతోష్, నగేష్ , శ్రీ శేషాద్రి ఆటో ఫిల్స్ డీలర్ డాక్టర్ నాగబత్తిని రవి, డీలర్లు పాల్గొన్నారు.



# రైతులు, కూలీలు, సామాన్య మధ్యతరగతి ప్రజల, వూసే లేని, కేంద్ర బడ్జెట్

**– ధరల తగ్గింపు ఊసేలేని బడ్జెట్**

**– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**

**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఈరోజు పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల రైతులకు, వ్యవసాయ కూలీలకు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు, ఒరిగింది ఏమీలేదని, వాళ్ల ఊసే బడ్జెట్లో లేదని, అదేవిధంగా పెరుగుతున్న డీజిల్ పెట్రోల్ వంటగ్యాస్ నిత్యవసర సరుకుల ధరల గురించి కనీసం ప్రస్తావించకపోవడం, ఈ దేశ ప్రజల పట్ల బిజెపికి ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విమర్శించారు, బడ్జెట్ గురించి ప్రస్తావిస్తూ దేశం ఈనాడు అనేక సవాళ్లు ఎదుర్కొంటుందని ముఖ్యంగా ఆర్థికంగా పేదలు అనేక ఇబ్బందులు పడి జీవనం సాగిస్తున్నారని, రోజుకు 1600 కోట్ల రూపాయలు సంపాదించే అదాని, రోజుకు 300 రూపాయలు సంపాదించే సామాన్య కూలీని ఒకే ఘటన కట్టి, దేశం వృత్తి రేటు 6.6 నుంచి 7.6 వరకు అదేవిధంగా 9. వరకు ఉర్ధా సాధిస్తామని చెప్పడం అంటే, మరొకసారి బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించారు, ఈనాడు దేశంలో కరోనా కారణంగా ఆర్థిక ఆర్థికంగా, నష్టపోయిన సామాన్య ప్రజల గురించి ఈ బడ్జెట్లో ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు, 60 70 శాతం ప్రజలు ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగానికి ఈ బడ్జెట్ లో నిధులు కాయని టైపు అంతంత మాత్రమే ఉందన్నారు, నల్ల చట్టాల ప్రస్తావన లేకుండా, నల్ల చట్టాల వల్ల చనిపోయిన 700 మంది రైతుల ప్రస్తావన లేకుండా, బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులు కూర్చొని రాసుకున్న ప్రసంగపాఠాన్ని నిర్మల సీతారామన్ చదివి వినిపించారని, ఆయన దుయబట్టారు, ఉపాధి గురించి ఉపాధి కల్పన రంగాల గురించి, యువతకు ఉద్యోగాల గురించి, అరాకొరగా ప్రస్తావించి యువతకు మొండి చేయి చూశారని విమర్శించారు, ఈ బడ్జెట్ విధానం చూస్తుంటే కొత్త సీసాలో పాత సారా మాదిరిగా చెప్పింది చెప్పి దేశాన్ని మేము ఏదో



చేస్తున్నామనేది తప్ప, దేశ ప్రజలకు, ఇచ్చే ఫలాలు గురించి ప్రస్తావించకపోవడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు, కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు ఇన్కమ్ టాక్స్ 37% నుండి 22 శాతానికి తగ్గించి పెట్టుబడుదల మెప్పు పొందేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించిందని ఆయన విమర్శించారు, దేశ ప్రజల కష్టనష్టాలు ఆర్థిక పరిస్థితులు వ్యవసాయ రంగం ఉపాధిరంగం ప్రస్తావని బడ్జెట్ వల్ల సామాన్య మధ్యతరగతి పేద ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఈ శూన్యమైన బడ్జెట్ అని ఆయన విమర్శించారు.

# మోగి పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

**మధిర, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :**
వరి నాట్లు వేసిన నాటి నుండి 30 రోజుల వరకు వరిలో ముగిపురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మధిర వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె రుక్మిణి దేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి పంటలో మోగి పురుగు ఉధృతం అవుతున్నదని దీని నివారణకు వేప నూనె 10000 పిపిఎం రెండు మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కార్టప్ హైడ్రోక్లోరైడ్ ఫోర్ జి గుళికలు 8 కిలోలు, లేదా ప్రిఫానిల్ గుళికలు నాలుగు కిలోలు, లేదా కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు 10 కిలోలు 20 కిలోల ఇసుకలో కలిపి చల్లాలన్నారు. హెక్టార్ కు 8 లింగాకర్షక బుట్టలను పెట్టి పురుగు ఉధృతిని గమనించాలన్నారు. బుట్టలలో వారంలో 30 నుంచి 35 పురుగులు పడినట్లయితే కార్టఫ్ హైడ్రోక్లోరైడ్ 50 డబ్ల్యూ పి 400 గ్రాములు, లేదా క్లోరంట్రా నిలిప్రోలు 18.5 ఎస్ సి 60 ఎమ్ ఎల్ ఎకరాకు పిచికారి చేసి మోగి పురుగు నివారణ చర్యలు తీసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు. ప్రకటన చేసిన వారిలో పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జి వేణుగోపాల్, డాక్టర్ పి ఝాన్సీ రాణి, కె నాగ స్వాతి ఉన్నారు.

# జాతీయోద్యమ నాయకుల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలి

**– ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి చాపల వెంకటేష్**



**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎం.వెంకటాయపాలెంలో బుధవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడారు.స్వాతంత్రోద్యమ పోరాట నాయకుల ఫోటోలతో ఎస్ఎఫ్ఐ క్యాలెండర్ ను ముద్రించడం జరిగిందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ,నూతన విద్యావిధానం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని కార్పొరేట్,ప్రైవేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు.ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టేందుకు విద్యార్థి,యువత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.విద్యకు నిధులు కేటాయించకుండా,వసతులు కల్పించకుండా,ఉపకార వేతనాలు ఇవ్వకుండా కుట్రలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సతీష్, వంశీ,నరసింహ,సాయి తదితరులు పాల్గొన్నారు.

# కెసీఆర్, కెటిఆర్లపై విమర్శలు చేస్తే సహించేది లేదు

**– బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పొన్నెకంటి సతీష్**

**కొత్తగూడెం/జూలూరుపాడు, ఫిబ్రవరి 1 (మనం ప్రతినిధి) :**
కెసీఆర్ కెటిఆర్ లపై విమర్శలు చేస్తే సహించేది లేదని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పొన్నెకంటి సతీష్ హెచ్చరించారు. బుధవారం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు తాత మదుసూదన్ ఆదేశాల మేరకు, జూలూరుపాడు మండల బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెకంటి సతీష్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివిధ నియోజకవర్గాలలో ఆత్మీయ సమ్మేళనాల పేరుతో సభలు నిర్వహించి బి ఆర్ ఎస్ పార్టీని కె సీ ఆర్ ని కె టి ఆర్ ను ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని, ఈ పద్దతిని సహించేది లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర నాయకుడు సీఎం కె సీ ఆర్ చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాల కారణంగానే వివిధ పార్టీ ల నుంచి అనేక మంది బి ఆర్ యస్ లో చేరారని, అంతేగాని తన వల్లే ఖమ్మం జిల్లాలో చేరికలు జరిగా యని పార్టీ పటిష్టంగా



మారిందని, పొంగులేటి అనడం విడ్డురంగా ఉందని, ఇలాంటి మాటలు చెప్తే ప్రజలే బుద్ధి చెప్తారని మండల అధ్యక్షులు పొన్నెకంటీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడియా సోని, మండల ప్రధాన కార్యదర్శి నున్న రంగారావు, మండల ఉపాధ్యక్షుడు ఎస్కే మైబు, భోజ్యా తండ సర్పంచ్ కిషన్ లాల్ , దుద్దుగూరి కృష్ణ ప్రసాద్, మోదుగు రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పనితీ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ దేవరకొండ కిరణ్, యల్లంకి పుల్లయ్య, మాచినేని సత్యం, తిరుపతి, ప్రభాకర్, బోడ కృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి

**– నా వంతు ఆర్థిక సహకారం అందిస్తా – పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి**



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ప్రక్కన నూతనంగా నిర్మాణం చేస్తున్న పనులను బుధవారం ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. భవన నిర్మాణ పనుల విషయమై ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మండల ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో సొంత భవన నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. మిగిలిన భవన నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు తన వంతు ఆర్థిక సహకారం అందిస్తానని, జర్నలిస్టులకు ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు కమిటీ గౌరవ అధ్యక్షులు అత్తులూరి హనుమంతరావు, దేగల వెంకటేశ్వరరావు, తోళ్ళబుచ్చాలు, కాసరబోయిన వెంకటేశ్వర్లు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, ఎడ్లీకర్ల, కోలేటి నారాయణ, కందికొండ శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పిటిసి మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, తాసిల్దార్ ధారా ప్రసాద్, ఎంపీడీవో కే జమలారెడ్డి, నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల వ్యతిరేక కార్పొరేట్ అనుకూల బడ్జెట్..

**– బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూధన్**

**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల వ్యతిరేక కార్పొరేట్ అనుకూల బడ్జెట్. ఆర్థిక మంత్రి ప్రసంగంలో తెలంగాణకు ప్రత్యేక ప్రకటనలు ఏమీ లేవు.పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీల గురించి కూడా ప్రస్తావన లేదు. పునర్విభజన చట్టాన్ని ఆమోదించి పదేళ్లు అవుతున్న ఇప్పటివరకు బిజెపి ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు.తెలంగాణ నుండి బీజేపీకి నలుగురు ఎంపీలు ఉన్నా తెలంగాణా కు ఏమి ప్రయోజనం లేదు. బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రజలకు సమాధానం .బీజేపీది ఎన్నికల రాజకీయ బడ్జెట్.కర్ణాటకలో ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 5,300 కోట్లు కేటాయించారు. గుజరాత్ ఎన్నికల సందర్భంగా గుజరాత్ కు నిధులు ఇచ్చారు.దేశంలో 150 మెడికల్ కాలేజీలు ఇచ్చామని చెప్తున్న కేంద్రం తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు.తెలంగాణలోని పాలమూరు, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులలో ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదు.

## మండలంలోని వివిధ కుటుంబాలను పరామర్శించిన టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో తిరుమలపురం తండాలో ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన బానోతు బదిలీ గారి కుటుంబాన్ని పరామర్శించారు..మండలంలో చెరువుమధారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నాగపల్లి వెంకట్ రెడ్డి మరియు మేర చిన్న నాగయ్య గార్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మండలంలోని బుద్ధారం గ్రామంలో అనారోగ్యం కారణంగా మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాయగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు.మంగాపురం తండా గ్రామంలో నా ఆరోగ్యంతో బాధపడుతున్న తెజావతు గిల ను పరామర్శించి, ఇటీవల మరణించిన వారి కుటుంబానికి ప్రమర్శించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదల్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు,ఖమ్మంజిల్లా కాంగ్రెస్ నాయకులు కుక్కల హానమంతరావు, నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్న నాయక్,చెరువుమధరం గ్రామ సర్పంచ్ ఈవురి శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అరేకట్ల గురువయ్య, భూక్యా సీత్య,పాలేరు నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సూరేపల్లి రవి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు దనావతు సంతోష్ , భూక్యా బాలాజీ,పర్వత కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న డా.కోట రాంబాబు



**బోనకల్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** మండలం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ సాయిబాబా గుడి దగ్గర జరుగుతున్న కొత్తపల్లి వినయ్ కుమార్, సౌజన్య ల వివాహ వేడుకకు హాజరై నూతన బుధవారం నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ బోనకల్ మండల టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజీవీబీ బ్యాంకు నందు డిపాజిట్లపై అధిక వడ్డీ

**బోనకల్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ఏపీజీవీబీ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు బుధవారం మేనేజర్, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ: గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు ఖాతాదారులకు డిపాజిట్లు పై అత్యధిక వడ్డీరేట్లు, అనగా 8 శాతం ఇవ్వబడుతుంది.అని ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న ఖాతాదారులు అందరూ వినియోగించుకోవాలని, ఇతర ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ బ్యాంక్ లలో కూడా డిపాజిట్లు పై ఇంత గరిష్టమైన వడ్డీ రేట్లు లేవు నువ్వు అని, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ సీతారాములు తెలిపారు.

## కూసుమంచి శివాలయం నూతన పాలకమండలి నియామకం



**కూసుమంచి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి సిఫారసు మేరకు. కూసుమంచి గణపయ్యేశ్వర ఆలయ నూతన పాలకమండలిని. దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ వారు ప్రకటించడం జరిగినది.ఎంపికైన నూతన పాలకమండలి సభ్యులు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఆలయ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య, మహమ్మద్ ఆసిఫ్ పాషా, పార్టీ నాయకులు మల్లిడి వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కిరేణి సీతారాములు,పాలకమండలి చైర్మన్ వీరవెల్లి వెంకటేశ్వర్లు, సభ్యులు కొక్కిరేణి వీరస్వామి, నలగాటి నాగేశ్వరరావు, మక్కపల్లి రామకృష్ణ యాదవ్, అర్వపల్లి వెంకటేశ్వర్లు, గుండా వనజ, కట్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు



**కల్లూరు టౌన్, ఫిబ్రవరి 1(మనం న్యూస్):** కల్లూరు ఎంపీపీ బీరవల్లి రఘు జన్మదిన వేడుకలు బుధవారం కల్లూరు పట్టణ పరిధిలో ఉన్న ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ కట్టా అజయ్ బాబు,రైతు సన్వయ కమిటీ కన్వీనర్ లక్కినేని రఘులు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్ని జరుపుకోవాలని కోరారు.అనంతరం ఎంపీపీ బీరవల్లి రఘు ను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ,పంచాయితీ సెక్రటరీ లు,బి ఆర్ ఎస్ నాయకులు కొరకొప్పు ప్రసాద్,కల్లూరు సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణ రావు,ఎంపీ ఓ , కటమనేని వెంకటేశ్వర రావు,సర్పంచ్ లు నామా రాధమ్మ , సింగిషాల ప్రసాద్, రావి సూర్య నారాయణ,నందిగాం ప్రసాద్ ,అంకిరెడ్డి వెంకట రెడ్డి మరియు ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సుభాని కుటుంబాన్ని పరామర్శించిన వైరా ఎంఎల్ఏ రాములు నాయక్



**కొత్తగూడెం/జూలూరుపాడు, ఫిబ్రవరి 1 (మనం ప్రతినిధి) :** జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామపంచాయతీ పరిధిలో పుట్టకోట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు ఎస్.కె.సుభాని తండ్రి యాకుబ్ అలీ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకొన్న వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ ఆయన ఇంటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, మండల ఎంపీపీ లావుడియా సోనీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి నున్న రంగారావు, ఎంపిటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, మండల ఉపాధ్యక్షుడు ఎస్కే మైబు , భోజ్యా తండా సర్పంచ్ కిషన్ లాల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పణితి వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు ధర్మ , మోదుగు రామకృష్ణ, వేల్పుల నరసింహారావు, రామిశెట్టి రాంబాబు, చాపలమడుగు రామ్మూర్తి, రోకటి సురేష్ , యల్లంకి పుల్లయ్య మాచినేని సత్యం, తాలూరి రామారావు, భూక్య జగన్, బోడ కృష్ణ ,తిరుపతి, ప్రభాకర్ మోదుగు నరసింహారావు, బాదావత్ లక్ష్మణ్, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇది పక్కా రైతు వ్యతిరేక బడ్జెట్

- తెలంగాణను పూర్తిగా విస్మరించారు.
- ఎన్నో అడిగాం..అన్నీ మరిచారు
- కనీస మద్దతు ధర ఊసే లేదు
- కర్నాటకనే గుర్తుందా... మేము గుర్తు లేమా..
- పార్లమెంట్ లోనే తేల్చుకుంటాం
- కేంద్ర బడ్జెట్ పై బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు ధ్వజం



**ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం బ్యూరో) :** ఇది పక్కా రైతు, గ్రామీణ, పేదల, తెలంగాణ వ్యతిరేక బడ్జెట్ అని బీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. బుధవారం న్యూఢిల్లీలో బడ్జెట్ పై పార్లమెంటరీ నాయకుడు కె.కేశవరావుతో కలసి, విలేకరులతో మాట్లాడారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా మరిచిపోయిందని అన్నారు. తాము ఎప్పటి నుంచో అడుగుతున్న ఏ ఒక్క దానిని బడ్జెట్లో ఇవ్వలేదని అన్నారు. ఏ ఒక్క దానికి పైసా నిధులు కేటాయించకుండా తీవ్ర వివక్షత చూపించిందని నామ అన్నారు. ఏదో చేస్తుందని గ్రామీణ, బడుగు, పేద, బలహీన వర్గాల ప్రజలు ఎంతగానో ఎదురు చూశారని, తీరా బడ్జెట్ చూశాక అంతా అవాక్కయ్యామని అన్నారు. బడ్జెట్లో ఎక్కడా కనీసం రైతుల గురించిన మాటేలేదన్నారు. బడ్జెట్లో తెలంగాణ ప్రస్తావనే లేదన్నారు. కాళేశ్వరం లాంటి ఎన్నో ప్రాజెక్టులు, కాలువలు, నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగు, తాగు నీటిని అందించిన తెలంగాణ గురించిన ప్రస్తావన లేకపోవడం, నిధులు గురించి ఊసే లేకపోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. రైతు వ్యతిరేక బిల్లులు తీసుకొచ్చి, వారి ఆందోళనతో వెనక్కి తీసుకున్నారని, కానీ బడ్జెట్లో కూడా రైతుల ప్రయోజనాలను పూర్తిగా విస్మరించి, వారికి తీవ్ర అన్యాయం చేశారని నామ పేర్కొన్నారు. కనీస మద్దతు ధర చట్టబద్ధత గురించి ప్రస్తావన లేవన్నారు. కేంద్రానివన్నీ మాయ, మోసపు మాటలని ధ్వజమెత్తారు. కర్ణాటకలో మాత్రమే కరవు ఉందట... దేశంలో ఎక్కడా లేదా ?.. రూ.5,300 కోట్లు ఒక్క రాష్ట్రానికే ఇచ్చారు.. మిగతా రాష్ట్రాలు లేవా ? ప్రజలు లేరా ? అని కేంద్రాన్ని నిలదీశారు. 9 ఏళ్లలో 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు.. ఎక్కడ ఇచ్చారని ప్రశ్నించారు.. ఇప్పటి దాకా దాదాపు 18 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని, కొత్తవి ఇవ్వకపోగా ఉన్నవాటిని సైతం ఊడగొడుతున్నారని దుయ్యబట్టారు. నీతి అయోగ్ సిఫార్స్ చేసిన మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలకు నిధులు ఇస్తారని అనుకున్నాం కానీ, పైసా ఇవ్వకుండా వివక్షత చూపించారని అన్నారు. నిధులు ఇవ్వకపోగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు సైతం అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు. పర్ క్యాపిటల్ ఇన్ కం లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, ఒకప్పుడు రూ. 1,12,152 ఉంటే ఇప్పుడు రూ.2,75,443 ఉందని అన్నారు. 153 మెడికల్ కాలేజీల్లో తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. బిఆర్ ఎస్ ఎంపీలు అనేక రకాలుగా పోరాటం చేసినా ఒక్కటి కూడా ఇవ్వలేదని అన్నారు. సొంత నిధులతో వాటిని ఏర్పాటు చేసుకున్నామని నామ చెప్పారు. గ్రామీణాభివృద్ధిని, తెలంగాణాను పూర్తిగా విస్మరించిన కేంద్రం నిరంకుశ విధానాలపై పార్లమెంట్ లో పెద్ద ఎత్తున పోరాడతామని నామ స్పష్టం చేశారు. రైల్వే ప్రాజెక్టుల్లోనూ తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదన్నారు. తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు జాతీయ హోదా, నిధులు కేటాయింపుల్లో ను, విభజన హామీల్లోనూ తీవ్ర వివక్షత చూపించిందని నామ ధ్వజమెత్తారు. ఇది పేద, రైతు, మధ్య తరగతి ప్రజలను తీవ్ర అసంతృప్తికి, నిరుత్సాహానికి గురి చేసిందన్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి ఏమి చెప్పనేలేదన్నారు. మరో వైపు విభజన చట్టం ఊసే లేదన్నారు. విద్యా, వైద్యానికి నిధుల్లో భారీగా కోత విధించారని అన్నారు. తెలంగాణకు రావాల్సిన వేలాది కోట్ల బకాయిలు, నిధులు గురించిన ప్రస్తావనే లేదన్నారు. అన్నదాతను పూర్తిగా విస్మరించిన కేంద్రం తగిన మూల్యం చెల్లించకతప్పదని నామ స్పష్టం చేశారు.

# మన ఊరు – మనబడి , మన బస్తీ– మనబడి ప్రారంభోత్సవం

- ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని పాఠశాలను ప్రారంభించిన ఎం.ఎల్.ఎ హరిప్రియ నాయక్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యా వైద్యం వ్యవసాయ రంగంలో గుణాత్మకమైన మార్పులు
- ఎం.ఎల్.ఎ బానోత్ హరిప్రియ నాయక్ . కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఇల్లందు, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :**
ఇల్లందు స్టేషన్ బస్తి19,20, వార్డుల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను 64 లక్షల రూపాయల నిధులతో నిర్మించి బుధవారంమన ఊరు–మనబడి, మనబస్తీ– మనబడి కార్యక్రమంలో భాగంగా ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ బస్తీ నందు పనులు పూర్తయిన పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దిశా నిర్దేశం మేరకు పనులు పూర్తయిన బడులను ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు..ఈ మేరకు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు హరిప్రియ నాయక్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ విద్య వైద్యం వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించారని అనతి కాలంలోనే వ్యవసాయ రంగంలో ఎన్నో మార్పులు చేసుకుంటూ రైతాంగానికి అండగా నిలుస్తూ ఈరోజు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో అగ్రగామిగా నిలిచిందని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆనందం వ్యక్తం చేశారు . అంతేకాకుండా వైద్యరంగంలో కూడా ఎంతో ముందు జాగ్రత్తతో చేయూతనిస్తూ గర్భిణీ స్త్రీల దగ్గర నుండి వృద్ధుల వరకు ఒక్కరికి ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందిస్తున్నారన్నారు.. అందులో భాగంగానే ఇల్లందు వైద్య విధాన పరిషత్తులోకి మార్చి ప్రత్యేక వైద్య నిపుణులను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలని కాదు నీ కరమైన వైద్య సౌకర్యాలను లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారని హర్షం వ్యక్తం చేశారు. విద్యారంగం చూసుకుంటే నేడు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ స్కూల్లోనూ అనేక రకమైన గుణాత్మకమైన మార్పులతో విద్య అందుతుందన్నారు కోట్ల రూపాయల నిధుల మందులతో పాఠశాల భవనాలు అత్యధికమైనటువంటి ఫర్నిచర్ మిడ్ డే మీల్స్ చేయడానికి భోజనం హాల్ కాంపౌండ్ వాల్ ఇలా అనేక రకాల సదుపాయాలను సమకూరుస్తున్నారని వారు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా దాదాపు 64 లక్షల రూపాయల నిధులతో 300 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని, కొనియాడారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు దగ్గర నుంచి బాలబాలికలకు వేరు వేరు మరుగుదొడ్లు కాంపౌండ్ వాల్ స్కూల్లో ఎలక్ట్రిసిటీ సౌకర్యం అత్యాధునికరమైన బ్లాక్ బోర్డ్ స్టూడెంట్స్ సెట్టింగ్ స్టడీ టేబుల్స్ లతోపాటు ఆహ్లాదకరమైన పచ్చదనంతో పాఠశాలలు కళకళలాడుతున్నాయని జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ . దిండిగల రాజేందర్
ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావుఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా స్థానిక 20వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి , 21వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి సరిత ఇల్లందు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ఇల్లందు మున్సిపాలిటీ కమిషనర్ అంకు షావలి. తాసిల్దార్ కృష్ణవేణి . డి ఈ రచ్చ రామకృష్ణ, ఏఈ శంకర్, ఆర్ అండ్ బి, ఏ ఈ ,డిఈ, ఎస్ ఎం సి చైర్మన్లు ఇర్ఫాత్ బేగం చిత్తారి సునీత టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# పరికపల్లి చేయూత



**కొణిజర్ల, ఫిబ్రవరి 1 (మనం న్యూస్ ):**
కొణిజర్ల మండలం, పెద్దమునగాల గ్రామానికి చెందిన హరికోట్ల శౌరి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడినారు, వారిని స్థానిక సర్పంచ్, పరికపల్లి శ్రీనివాసరావు పరామర్శించి ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చినారు. ఆనంతరం అదే గ్రామానికి చెందిన వెన్నుముక ఆపరేషన్ చేయుంచుకున్న రొంటే రామలింగం, అనారోగ్యంతో బాధపడుతున్న నరసింహ లను పరామర్శించి వైద్యపరమైన తగు జాగ్రత్తలు చెప్పి ఆదుకుంటామని ధైర్యంగా ఉండలని సూచించి, అనారోగ్యంతో ఉన్న పలువురు కి ఆర్థిక సహాయం అందించినారు. ఈ సందర్భంగా సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేను కొన్ని సంవత్సరాలనుండి వృత్తిరీత్యా ప్రజా వైద్యుడిగా కొనసాగుతూ అనారోగ్యంతో బాధపడుతున్న అనేక ప్రజలకు సేవలు అందిస్తూ, వారి స్థితిగతులు తెలిసిన నాకు, వారిని మానసికంగా దృఢపరసి ఆర్థికంగా, ఆదుకొని వారిజీవన ప్రమాణలను మెరుగుపర్చడమే లక్ష్యమని, ప్రతిఒక్కరూ ఆపదలో ఉన్నవారికి చేతనైనంత సాయం చేసి సేవభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మరికంటి ఎల్లయ్య, తలారి చందు,ముళ్లగిరి రాత్తయ్య, పిట్టల వెంకటేశ్వర్లు, తలారి నాగేశ్వరరావు, కృష్ణ, ఉన్నారు.

# ఆర్ఎస్పీకి వెంటనే క్షమాపణలు చెప్పాలి

– ఆంతోటి శివ కృష్ణ



**బోనకల్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :**
బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పైన అనుచిత వ్యాఖ్యలు. చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తక్షణమే క్షమాపణలు చెప్పాలని బీఎస్పీ బోనకల్ మండలం ఉపాధ్యక్షుడు అంతోటి శివకృష్ణ డిమాండ్ చేశారు.ఆర్ఎస్పీపై లేని పోని ఆరోపణలు చేస్తే రాబోయే రోజుల్లో రాజకీయ సమాధి తప్పదని అన్నారు.

# వైరా వరప్రదాయని రిజర్వాయర్ పరిస్థితి కటకట

- త్రాగునీరు లేక చుట్టుప్రక్కల ఎనిమిది మండలాల ప్రజలు విలవిల
- వైరా రిజర్వాయర్ నీటిమట్టం కాపాడడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది : బిజెపి యువనేత బీపీ నాయక్



**బోనకల్ , ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :**
వైరా నియోజకవర్గ బిజెపి నాయకులు బీపీ నాయక్ మాట్లాడుతూ వైరా మండలంతో పాటు చుట్టుపక్కల 8 మండలాల ప్రజల దాహార్తిని, సాగనీరు త్రాగునీరు సౌకర్యాలను అందించే వైరా నియోజకవర్గ వరప్రదాయిని ఐన వైరా రిజర్వాయర్ నిర్వహణ అత్యంత ధారణ స్థితికి పడిపోయిందని బీపీ నాయక్ అభిప్రాయపడ్డారు.ప్రతి నీటి చుక్కను ఓడిసి పట్టుకొని, దేశ ప్రజలకు గొప్పగా జల సమృద్ధి ఫలాలను ఇస్తామని ప్రగల్భాలు పలికే కేసీఆర్ 2.5 టిఎంసి సామర్థ్యం గల వైరా రిజర్వాయర్ నీటిమట్టాన్ని కాపాడడంలోనే విఫలం చెందారు.కోట్ల రూపాయలు వెచ్చించి ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ కేవలం నీటి మూటలాగే మిగిలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంటెక్ వెల్ ద్వారా వైరా చుట్టుపక్కల 8 మండలాలకు త్రాగునీరు ఇవ్వడంలో, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మరియు మిషన్ భగీరథ అధికారులను సమన్వయ పరచడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే రాములు నాయక్ లు విఫలం చెందారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం వైరా రిజర్వాయర్ బ్యాలెన్స్ రిజర్వాయర్గా ప్రకటించిన కానీ ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వలన రిజర్వాయర్ పూర్తయి నీటిమట్టాన్ని ఏర్పాటు చేయాల్సిన ఉన్నా కానీ పట్టించుకోకపోవడంతో తాగునీరు అందక మహిళలు అవస్థలు పడుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆడపడుచు బిందేలు ఎత్తుకొని నీరు తీసుకురావాల్సిన పరిస్థితి లేదని కేసీఆర్ బహిరంగ సభలో చెపుతుంటే వినసొంపుగా ఉందని ఆనందించారే తప్ప ఆచరణలో ఫలితం సున్నా అని, పాలకులు కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్ల 29 గ్రామాలకు తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.సాగునీరు తాగునీరు సంపూర్తిగా వాడుకోవలసిన రిజర్వాయర్ నీటి సమృద్ధిని సరిగ్గా ప్రజలకు కనీసం త్రాగునీరు కూడా ఇవ్వలేక దుస్థితిలో వైరా రిజర్వాయర్ను ఉంచారని మండిపడ్డారు.స్థానిక ఎమ్మెల్యే వెంటనే చొరవ తీసుకొని అధికారులను సమన్వయపరిచి వైరా రిజర్వాయర్ నీటిమట్టాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి, నీటి కొరత లేకుండా సురక్షితమైన మంచినీరు ప్రజలందరూ అందించాలని భారతీయ జనతా పార్టీ నుండి యువనేత బీపీ నాయక్ డిమాండ్ చేశారు.

# విద్యకు పునర్జీవం పోస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్

**– నూతన హంగులతో సర్కార్ బడులు – 12 రకాల సదుపాయాలతో మోడల్ స్కూల్ లు**

**– కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు : ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ**



**గార్ల, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** రాష్ట్రంలో విద్యకు పునర్జీవనం పోస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అని నూతన హంగులతో 12 రకాల సదుపాయాలతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులకు అన్ని మౌళిక వసతులతో ఉచిత విద్యను అందించి విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే ఓ మహత్తర కార్యక్రమమే మనఊరు–మనబడి అని ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. బుధవారంనాడు గార్ల మండల పరిధిలోని పెద్దకిష్టాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మనఊరు మనబడి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గంగావత్ కుంతి అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మోడల్ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దారు రాము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యపట్ల ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. ఎంఇఓ పూల్ చంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకై చేపడుతున్న పథకాలలో మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా కల్పించేటువంటి వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచిగా చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా మనఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పెద్దకిష్టాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, పేద విద్యార్థులకు అన్ని మౌలిక



వసతులతో ఉచితంగా కార్పోరేట్ విద్యనందించడానికి రాష్ట్ర ప్రభుత్వం భవనాలకు మరమ్మతులు, రంగులు, అదనపు తరగతులు, కాంపౌండ్ వాళ్ళు, టాయ్ లెట్స్, మంచి లైటింగ్, ఫర్నీచర్, పచ్చని పరిసరాలు, పరిశుభ్రమైన త్రాగునీరు, డైనింగ్ హాల్స్ వంటి అన్ని విధాలా మౌళిక వసతులు కల్పించిందని, దానిలో భాగంగా ఈ పాఠశాలను అద్భుతంగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని విద్యార్థులందరు వీటన్నింటినీ సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థానంలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ , మండల స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్ , సర్పంచ్ కుంతి,విద్యా కమిటీ చైర్మన్ మోతిలాల్,ఎంపీటీసీ పరంగిణి ,ఎంఈఓ ఫుల్ చంద్ , తహశీల్దారు రాము, ఎంపీ ఓ రజిని ,సీఐ బాలాజీ , డి ఈ వెంకట్ రెడ్డి , ఏఈ శ్రీనివాస్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ తదితరులు పాల్గొన్నారు.

# తాగుబోతు టీచర్ మాకొద్దు

**– ఉదయం నుండి మధ్యాహ్నాం వరకు రోడ్డుపై రాస్తారోకో చేసిన విద్యార్థులు**

**– తాగుబోతు టీచర్ బదిలీతో సమ్మె విరమణ**

**మహబూబాబాద్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** గార్ల మడల పరిధిలోని సీతంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత బోధించే తాగుబోతు టీచర్ మాకొద్దు అంటూ విద్యార్థులు రోడ్డెక్కి రాస్తారోకో నిర్వహించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. విద్యార్థిని విద్యార్థులు చెప్పిన వివరాల ప్రకారం గత కొంత కాలంగా సీతంపేట ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో గణితం బోధించే ఉపాధ్యాయుడు గంగావత్ క్రిష్ణ ప్రతి రోజు మద్యం సేవించి పాఠశాలకు వచ్చి తమతో అసభ్యంగా ప్రవర్తించేవాడని అతని చేష్టలు భరించలేక జిల్లా విద్యాశాఖ అధికారికి పిర్యాదు చేయగా క్రిష్ణసార్ ను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. సస్పెండ్ అయిన ఉపాధ్యాయుడు క్రిష్ణను జనవరి 30న జిల్లా విద్యాశాఖ అధికారి మళ్ళీ ఇదే పాఠశాలకు పంపారని ఆ తాగుబోతు కీచక టీచర్ మాకొద్దు అంటూ నేడు పాఠశాలకు తాళం వేసి రోడ్డుపై రాస్తారోకో చేయటం జరింగిందని విద్యార్థులు తెలిపారు.రక్షించండి రక్షించండి పిల్లల భవిష్యత్తును రక్షించండి, వద్దు వద్దు మాకీ తాగుబోతు మ్యాస్ టీచర్, సంస్కారం లేని ఉపాధ్యాయుడు చదువు చెప్పడం దండగా వంటి నినాదాలు చేస్తూ దాదాపు 4 గంటలపాటు విద్యార్థిని విద్యార్థులు రోడ్డుపై రాస్తా రోకో చేయడంతో ఎక్కడి కక్కడ ట్రాఫిక్ ఏర్పడగా గార్ల ఎస్ఐ వెంకన్న కల్పించుకొని విద్యార్థులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినపదపటికి విద్యార్థులు వినకపోవడంతో ప్రేక్షకపాత్ర వహించారు. ఇక్కడ





విద్యార్థులు చేస్తున్న ఆందోళనలను మండల విద్యాధికారి పూల్ చంద్ డి.ఇ.ఓకు వివరించడంతో స్పందించిన డి.ఇ.ఓ ఆ తాగుబోతు టీచర్ ను వేరే స్కూల్ కు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయడంతో విద్యార్థులు శాంతించి తిరిగి పాఠశాల తాళాలను తీసి క్లాస్ రూమ్ లకు వెళ్లారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– ఎంపీటీసీ–2 విక్రంరెడ్డి, ఏపిఎం వరదయ్య.**



**తొర్రూరు, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ యువ మహిళలకు ఇస్తున్నటువంటి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని మహిళా యువత సద్వినియోగం చేసుకోవాలని అమ్మపురం గ్రామ ఎంపీటీసీ 2 విక్రంరెడ్డి, ఏపిఎం వరదయ్య అన్నారు. అమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచితం కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని వారు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన 50 మంది నిరుద్యోగ మహిళ యువత 30 రోజులపాటు నిర్వహించే ఉచిత కుట్టు మిషన్ శిబిరంలో శిక్షణ పొంది ఆర్థికంగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. గ్రామంలోని మూడు గ్రామైక్య సంఘాలలో ఉన్న నిరుద్యోగ మహిళ యువత సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ ట్రైనర్ కొత్తూరు సరస్వతి, సిసి సాయి మల్లు, గ్రామైక్య సంఘాల అధ్యక్షురాలు, వివోఏలు, మమత, మాధవి, రాధిక, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## గంగమ్మ తల్లి గుడి ద్వార బంధం ఎత్తుట కార్యక్రమం



**కురవి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** గంగమ్మ తల్లి గుడి ద్వార బంధం ఎత్తుట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యంపిపి దంపతులు.గుగులోత్ పద్మావతి రవినాయక్. నేడు కురవి మండల కేంద్రము చెరువు గట్టున నిర్మిస్తున్న యాదవ కులస్థుల ఆరాధ్య కులదేవత గంగమ్మ తల్లి గుడి ముఖద్వారం ఎత్తుట కార్యక్రమాన్ని మహిళలు మంగళహారతులు అందించగా శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో లింగ్యాతండా (కె) సర్పంచ్ బాదావత్ రవి, సీనియర్ పాత్రికేయులు నద్దునూరి మహేష్ యాదవ్,బి సి సెల్ కురవి మండల అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీశైలం యాదవ్,యూత్ నాయకులు బానోత్ గణేష్, మహిళలు,యాదవ సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు



**కురవి మండల కేంద్రంలో....**

యాదవ్ కులస్తుల కుల దైవమైన గంగమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణంలో భాగంగా దర్వాజ,ప్రతిష్ట పూజ కార్యక్రమంలో పాల్గొన్న డోర్నకల్ బీఅర్ఎస్ యువనేత డిఎస్ రవిచంద్ర వారి వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలిపోయిన పత్తి



**కురవి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** కురవి మండలం అయ్యగారి పల్లి గ్రామంలోని పొన్నెబోయిన మధుసూదన్ అనే రైతు తను పండించిన పత్తి ప్రమాదవశాత్తు కాలిపోవడంతో సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి నష్ట పరిహారం అందేలా చూడాలని మాట్లాడి రైతుకు ధైర్యం చెప్పిన డోర్నకల్ బీఆర్ఎస్ యువ నేత డిఎస్ రవిచంద్ర మరియు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి,మరియు మాజీ ఆలయం ఛైర్మన్ రాజు నాయక్, దుడ్డేలా వినోద్ స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## నూతన భవన నిర్మాణం చేయాలని వినతి



**కురవి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) :** రెండో విడత మన ఊరు – మన బడి పథకం కింద కురవి హై స్కూల్ ని ఎంపిక చేసి ,నూతన భవన నిర్మాణం చేయాలని. ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆద్వర్యంలో ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కి వినతిపత్రం అందజేసినారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు, మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక వీరేందర్ ,నిమ్మిశెట్టి మురళి,మండల నాయకులు మహేష్,అనిల్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు-మన బడి పనులను ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**కురవి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్)** : కురవి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మన బడి పనులను డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రారంభించారు. కేసీఆర్ నాయకత్వం లో పాఠశాలలు పూర్తిగా అభివృద్ధి లోకి వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. కార్పొరేట్ స్కూల్స్ ను తలదన్నే విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు పద్మావతి రవినాయక్, పీఆర్ ఈఈ సురేష్, డీఈ మహేష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య,సొసైటీ చైర్మన్ లు దొడ్డ గోవర్ధన్ రెడ్డి,గార్లపాటి వెంకట్ రెడ్డి,సర్పంచ్ నూతక్కి పద్మా నరసింహా రావు,ఎంపీటీసీ చిన్నం భాస్కర్,ఎంపీడీఓ సరస్వతి, తహశీల్దార్ ఇమ్మానియెల్,మండల స్పెషల్ ఆఫీసర్ నర్మదా, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రాజునాయక్, ఎస్ఎంఎస్ చైర్మన్ ఉపేందర్,ఆర్బీఎస్ గ్రామ కన్వీనర్ బెడద వీరన్న,మేక నాగిరెడ్డి,బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన శ్రీశైలం, యూత్ మండల నాయకులు బానోత్ గణేష్,బీఆర్ఎస్ నాయకులు భద్రయ్య,రాజన్న,స్కూల్ హెచ్ఎం సావిత్రి, ఏఈ శ్రీనివాస్, ఎంపీఓ రఘుపతి రెడ్డి,విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. కురవి ఆంధ్రజ్యోతి పత్రిక ప్రతినిధి శ్రీధర్ నాయనమ్మ మహాలక్ష్మి మరణించిన సంగతి తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### - మరిపెడ ఎస్ఐ సంతోష్

**మరిపెడ, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులు మొబైల్ వాడితున్నప్పుడు ఎవరికి కూడా ఓటిపీలు చెప్పరాదని, అనవసర లింకులను ఓపెన్ చేయరాదని మరిపెడ ఎస్ఐ సంతోష్ సూచించారు. బుధవారం ఆయన మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్




ఉన్నత పాఠశాల సీతారాంపురం లో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తేళ్ళ శ్రీనివాస్ గారి అధ్యక్షతన నిర్వహించిన సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు మొబైల్ ఫోన్స్ ఉపయోగిస్తూ పబ్జి, లోన్ యాప్, ఫేస్బుక్, వాట్సప్,ఇన్స్టాగ్రామ్ మొదలైన ఆటలు, విరివిగా సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం ఉపయోగిస్తున్నారన్నారు. ఈ సమయంలో బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నామని ఫోన్లో చేసి మోసాలు చేస్తుంటారని, అలాంటి సమయంలో బ్యాంకుకు వెళ్లి మాత్రమే సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. అదే విధంగా సోషల్ మీడియాలో బెట్టింగ్ లో పాల్గొనరాదని హెచ్చరించారు. పర్సనల్ ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తారని, ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు తల్లిదండ్రులకు విషయాన్ని తెలియజేయాలన్నారు. రైతుబంధు సంబంధించిన అధికారులమంటూ ఫోన్ చేస్తే తొందరపడి సమాచారం ఇవ్వరాదన్నారు. అనుకోకుండా సైబర్ మోసాల బారిన పడితే వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలని, 1930 నంబర్ కు ఫోన్ చేసి దగ్గరలో ఉన్న పీఎస్ను ఆశ్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్ఐ ఝాన్సి, ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్, రాజకుమారి, వెంకన్న, సురేష్, సఫియా బేగం, ఉమాదేవి, తదితరులున్నారు.

## విద్యార్థులను అభినందించిన నవీన్‌రావు
### - తైక్వాండోలో మరిపెడ విద్యార్థుల ప్రతిభ

**మరిపెడ, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** హైదరాబాద్ ఘట్కేసర్ ఎన్ఎఫ్సీ నగర్లో జనవరి 27 28 29 వరకు జరిగిన తెలంగాణ రాష్ట స్థాయి సబ్ జూనియర్, కాడెట్ బాల, బాలికల తైక్వాండో పోటీలో మహబూబాబాద్ జిల్లా మరిపెడకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ



కనబర్చి మెడల్స్ పొందారు. ఉత్తమ ప్రతిభ కనబర్చి జూనియర్ 32 కేజీ విభాగంలో లవత్ ఉమేష్ చంద్ర బంగారు, కేడెట్ 53 కేజీ విభాగంలో హాలావత్ జగదీష్ పాల్గొని కాంస్య పతకాలు సాధించారు. బుధవారం విద్యార్థులను జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు అభినందించారు. మరిపెడకు చెందిన క్రీడాకారులను తైక్వాండో తీర్చి దిద్దిన జిల్లా కార్యదర్శి, కోచ్ కల్లేపల్లి రమేష్, కోసని మానసను కూడా అభినందించారు

## కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు.....
### - ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



**మహబూబాబాద్, ఫిబ్రవరి 1 (మనం ప్రతినిధి):** కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులకు అన్ని మౌళిక వసతులతో ఉచిత విద్యను అందించి విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమం మనఊరు-మనబడి అని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలోని గూడూరు మండలం తీగలవేణి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మనఊరు మనబడి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సుజాత అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాఠశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శైలజా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యపట్ల ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతుందని,విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు.ఎంపిపి సుజాత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకై చేపడుతున్న పథకాలలో మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా కల్పించేటువంటి వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచిగా చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని నా కోరిక అని అన్నారు.ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా మనఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా తీగలవేణి గ్రామంలోని



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందని, పేద విద్యార్థులకు అన్ని మౌలిక వసతులతో ఉచితంగా కార్పోరేట్ విద్యనందించడానికి రాష్ట్ర ప్రభుత్వం భవనాలకు మరమ్మతులు మరియు రంగులు, అదనపు తరగతులు, కాంపౌండ్ వాళ్ళు, టాయ్ లెట్స్, మంచి లైటింగ్, ఫర్నీచర్, పచ్చని పరిసరాలు, పరిశుభ్రమైన త్రాగునీరు, డైనింగ్ హాల్స్ వంటి అన్ని విధాలా మౌళిక వసతులు కల్పించిందని, దానిలో భాగంగా ఈ పాఠశాలను అద్భుతంగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని విద్యార్థులందరు వీటన్నింటినీ సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థానంలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శైలజ రెడ్డి, ఎం.పి.పి.సుజాత,వైస్ ఎం.పి.పి.ఆర్య వీరయ్య, ఎంపిటిసి వాసుదేవరెడ్డి, డిటీడీవో ఎర్రయ్య, ఎంపిడిఓ,హెచ్ ఎం.భిక్షపతి , జిల్లా అధికారులు,ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## భాషా పండితుల, వ్యాయామ ఉపాధ్యాయుల నిరసన

**మరిపెడ, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సీతారాంపురం లో భాషా పండిత సంఘాల ఉమ్మడి ఐక్య వేదిక పోరాట మరియు వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యాచరణలో భాగంగా ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి రాష్ట్రంలోని అన్ని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న లాంగ్వేజ్ పండిట్స్, తెలుగు, హిందీ, ఉర్దూ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు తొమ్మిదవ, పదవ తరగతి ఉన్నత తరగతుల బోధనను బహిష్కరిస్తూ వారికి జాబ్ చార్ట్ ద్వారా పనిచేయాల్సిన తరగతులు 6, 7, 8 అని మాత్రమే తెలియజేశారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ 2 భాషా పండితులను వ్యాయామ ఉపాధ్యాయులను అప్గ్రేడ్ చేస్తున్నామని చెప్పి ఇప్పటివరకు కూడా అది అమలు చేయకపోవడంతో ప్రభుత్వానికి వారి యొక్క నిరసనను తెలియజేశారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయబద్ధమైన వారి యొక్క హక్కును పొందడానికి సహకారం అందించాలని ఉపాధ్యాయులు



రాజకుమారి వ్యాయామ ఉపాధ్యాయురాలు, కే. వెంకన్న తెలుగు భాష ఉపాధ్యాయులు, ఎం సురేష్ తెలుగు భాష ఉపాధ్యాయులు, సఫియా బేగం హిందీ ఉపాధ్యాయురాలు, ఏ ఉమాదేవి హిందీ ఉపాధ్యాయురాలు, అందరూ కలిసి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ తేళ్ళ శ్రీనివాస్‌కి దరఖాస్తు రూపంలో వారి విన్నపము అందజేశారు.



## బడ్జెట్‌లో తెలంగాణ ప్రజలకు మొండి చేయి

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్)** : లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడా కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టే బడ్జెట్ విధానాలను ప్రకటించి తెలంగాణ రాష్ట్రా ప్రజలకు మొండి చేయి చూపి కేంద్రం తన పక్షపాత బుద్ధిని చూపిందని సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాస్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కర్ణాటక రాష్ట్రంపై కరుణ చూపి, విభజన చట్టంలో హామీలు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్శిటీ, ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధిని కూడా దెబ్బ కొట్టిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను నిరుత్సాహ పరిచిన బడ్జెట్ ను నిరసిస్తూ రేపు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సీపీఐ పార్టీ శ్రేణులు నిరసనలు చేపట్టి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధికి సీపీఐ పార్టీ 500 మంది కార్యకర్తలతో మార్చి 17 నుండి ఏప్రిల్ 17 వరకు ఎర్ర దండు లాంగ్ మార్చ్ బయ్యారం నుండి హైదరాబాద్ వరకు చేపట్టే మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ పార్టీ రాష్ట్ర నేతలు విష్వేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శి విజయ్ సారధి లు పాల్గొన్నారు.



## ఆర్‌టిసి కాంట్రాక్ట్ కార్మికుల మెరుపు సమ్మె

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్)** : ఆర్టీసీ కాంట్రాక్టు ఉద్యోగులు బుధవారం మెరుపు సమ్మెకు దిగారు. యాజమాన్యం కనీస వేతన చట్టాన్ని పాటించటం లేదని తమ కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం చెల్లించే వరకు విధులకు హాజరయ్యేది లేదని వెలిబుచ్చారు. ఆర్టీసీ పరిధిలో 26 ప్రైవేట్ బస్సులు తిరుగుతున్నాయని వాటి మీద ఆధారపడి 60 మంది దాకా పనిచేస్తున్నామని చెప్పుకొచ్చారు...